గోదావరి వద్ద పెరుగుతున్న నీటిమట్టం




PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతగా ఉండాలి




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 207 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 09 రూ - 03/- శుక్రవారం 25 జులై 2025


# దేశానికి దిశ చూపేలా తెలంగాణ కులగణన

**రాహుల్ హామీ మేరకు పకడ్బందీగా సర్వే**

**రాహుల్ డిమాండ్‌తో దిగొచ్చిన కేంద్రం**

**జనగణనతో పాటు కులగణనకు సర్కార్ నిర్ణయం**

**బిసికోటా ఆమోదించేలా కేంద్రంపై పోరాటం**

**మీరు పార్లమెంట్‌లో ..జంతర్‌మంతర్ వద్దమా పోరాటం**

**తెలంగాణ కులగణనపై సిఎం రేవంత్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్**

**మోడీ ఒరిజినల్‌లో బీసి కాదు...**

**కన్వర్టెడ్ అంటూ రేవంత్ సంచలన వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ,24(పిసిడబ్ల్యూ న్యూస్):** స్వాతంత్య్రం వచ్చిన తర్వాత దేశంలో ఇప్పటివరకు కులగణన జరగలేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాహుల్ లక్ష్యం మేరకు తెలంగాణలో సమగ్ర కులగణనను చేపట్టామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రకటించారని గుర్తుచేశారు. రాహుల్ ఒత్తిడితోనేకేంద్రం దిగివచ్చిన జనగణనతో పాటు, కులగణనకు అంగీకరించిందని అన్నారు. రాహుల్ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వే చేసిందని చెప్పారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేపై దిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎంపీలు, నేతలకు సీఎం రేవంత్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తెలంగాణలో కులగణన సర్వే ప్రక్రియను 2024లో మేం ప్రారంభించాం. తెలంగాణలో సామాజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే సమగ్రంగా మిగతాది 2లో...



# భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

# కులగణన సర్వే నిర్వహించడం అంత తేలిక కాదు

**తెలంగాణలో రేవంత్ అంచనాలకు మించి రాణించారు**

**సర్వేపై ఇచ్చిన ప్రజెంటేషన్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్**



**న్యూఢిల్లీ,24 (పిసిడబ్ల్యూ న్యూస్):** కులగణన సర్వే నిర్వహించడం అంత తేలిక కాదని తెలంగాణలో రేవంత్ రెడ్డి విజయవంతంగా కులగణన చేపట్టారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు అంచనాలకు మించి రాణించారని ప్రశంసించారు. దేశంలో సామాజిక న్యాయానికి ఇదో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేపై ఢిల్లీలో ప్రజెంటేషన్ నిర్వహించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుటుంబ సర్వేపై ఇచ్చిన ప్రజెంటేషన్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఒబిసి రిజర్వేషన్ల వ్యవహారం, రాష్ట్రం ఆమోదించి పంపించిన బిల్లుపై ఈ సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఆఫీసు రూముల్లో కూర్చొని కులగణన చేస్తే మంచి ఫలితాలు రావు. తెలంగాణ కులగణనలో దాదాపు 56 ప్రశ్నలు అడిగారు. దేశంలో నిర్వహించే కులగణనకు ఇది మార్గదర్శిగా నిలుస్తుంది. సరైన డేటా చేతిలో ఉంటేనే ఏదైనా చేయగలం. ఇప్పుడు తెలంగాణ చేతిలో సరైన డేటా ఉంది. వీధిస్థాయి వరకూ డేటా ఇప్పుడు సిద్ధంగా ఉంది. ఇండియాలో తెలంగాణకు మిగతా2లో...

# తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమం

**దేశానికి ఆదర్శంగా తెలంగాణ ఆర్థిక, సామాజిక సర్వే**

**రాష్ట్రపతి అనుమతి కోసం ఎదురు చూస్తున్న బిసి బిల్లు**

**రాహుల్ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం పోరాటం**

**రాహుల్, ఖర్గేలతో సిఎం, భట్టి తదితరుల భేటీ**

**ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించిన మల్లి కార్జున ఖర్గే**



**న్యూఢిల్లీ,24 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో శాస్త్రీయంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే దేశానికి ఆదర్శం కావాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉద్ఘాటించారు. తెలంగాణ సర్వే ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యాసంస్థల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సిఫారసు చేస్తోందని తెలిపారు. బీసీ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోందని వెల్లడించారు. ఈ చారిత్రాత్మక ప్రయత్నంలో కృషి చేసిన విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి నేతృత్వంలోని బృందానికి మల్లికార్జున ఖర్గే కృతజ్ఞతలు మిగతా2లో...

## భారత టెక్కీలను దూరం పెట్టండి






## బండి సంజయ్, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు నాన్‌బెయిలబుల్ వారెంట్

**హైదరాబాద్,24 (పిసిడబ్ల్యూ న్యూస్):**కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టు నాన్‌బెయిలబుల్ వారంట్ మిగతా2లో...

## సాగర్ కుడికాల్వ నుంచి ఎపికి నీరు విడుదల

☛అనుమతులు లేకుండా నీటి విడుదలపై అభ్యంతరం ☛కెఆర్ఎంబికి ఫిర్యాదు చేసిన తెలంగాణ






# కెటిఆర్‌కు సిఎం జన్మదిన శుభాకాంక్షలు

**ఎక్స్ వేదికగా రేవంత్, కవితల విషెస్**

**తెలంగాణ భవన్‌లో కేక్ కట్ చేసిన కెటిఆర్**

**హైదరాబాద్,జులై 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని కోరారు. భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈమేరకు మిగతా2లో...

# 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

**దేశ జీడీపీలో 5 శాతానికి పైగా తెలంగాణ వాటా**

**ఇదే లక్ష్యంతో ముందుకు వెళుతున్నప్రభుత్వం**

**ఈ లక్ష్యసాధనలో పెట్టుబడులు పెట్టండి**

**ఇన్వెస్టోపియా గ్లోబల్' సమ్మిట్‌లో ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు**



**హైదరాబాద్,జులై 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దాలనేదే మా ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో పాలుపంచుకోవాలని యూఏఈ పారిశ్రామికవేత్తలను శ్రీధర్ బాబు కోరారు. గురువారం హెచ్ఐసీసీలో యూఏఈ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్' సమ్మిట్‌లోమాట్లాడారు. అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సును ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 'భౌగోళికంగా చిన్నదైనా, ఆశయాలు, ఆచరణలో మాత్రం తెలంగాణ చాలా పెద్దది. స్వల్ప కాలంలోనే ఫీనిక్స్ పక్షిలా ఎదిగి ఇతర రాష్ట్రాలకు అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా నిలిచింది. 2024-25లో జీఎస్‌డీపీలో 8.2 శాతం వృద్ధి నమోదైంది. ఇది జాతీయ సగటు-(7.6శాతం) కంటే ఎక్కువ. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతానికి పైగా ఉంది అందుకే తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 టిలియన్ డాలర్లకు చేర్చడమే ప్రభుత్వ సంకల్పమని శ్రీధర్‌బాబు అన్నారు.రాష్ట్రంలో డ్రై పోర్టులు, మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల విస్తరణకు ప్రణాళికలు రూపొందించాం. నెట్-జీరో పారిశ్రామిక పార్కులు, ఈవీ జోన్లు, గ్రీన్ లాజిస్టిక్ హబ్‌లు, రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్), మెట్రో ఫేజ్ - 2 వంటి ప్రాజెక్టులు పారిశ్రామికా భివృద్ధికి మరింత ప్రోత్సాహం ఇవ్వనున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయబోతున్న ఫ్యూచర్ సిటీ-.. ఫిన్టెక్, క్లైమేట్‌టె-క్, స్మార్ట్ మొబిలిటీ- ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా మారబోతోంది. మిగతా2లో...

## కులగణన సర్వే నిర్వహించడం అంత తేలిక కాదు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న స్థాయిలో డేటా మరే రాష్ట్రంలోనూ లేదు. ధనం, భూమి ఎవరి చేతుల్లో ఉన్నాయో తెలిపే డేటా తెలంగాణలో ఉంది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తేయాల్సిన అవసరం ఉంది. అది పూర్తిగా బిజెపి భావజాలం. కులగణనను సరైన రీతిలో బిజెపి సర్కారు చేయదు. దేశ అసలైన వాస్తవ చిత్రాన్ని బహిర్గతం చేయడానికి బిజెపి ఇష్టపడదని రాహుల్ అన్నారు. సమాజాన్ని వేగంగా డెవలప్ చేసే శక్తి ఒక్క విద్యకే ఉందన్నారు దేశానికి ఇంగ్లీషు విద్య ఇప్పుడుచాలా అవసరం.. దళిత, ఆదివాసీ పిల్లలు ఇంగ్లీషులో చదవాల్సిన టైం వచ్చిందన్నారు. ఇంగ్లీషు తోపాటు ప్రాంతీయ భాషలు కూడా ముఖ్యమే అన్నారు రాహుల్ గాంధీ. బీజేపీ నేతలు ఇంగ్లీషు వద్దంటు న్నారు.. వారి పిల్లలు ఏం మీడియంలో చదువుతున్నారో నిలదీయాలన్నారు రాహుల్ గాంధీ. వెనక బడిన వర్గాల పిల్లలు ఇంగ్లీషు చదవకూడదా అని ప్రశ్నించారు రాహుల్ గాంధీ. కుల గణన చాలా స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు. దేశంలో సామాజిక న్యాయానికి ఇదో మైలురాయి అని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభినందించారు. దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాల్సిన అవసరం ఉంది.. కుల గణన నిర్వహణకు ఓ మార్గదర్శకం అన్నారు. కులగణన సక్సెస్ లో నిపుణుల కమిటీ- పాత్ర అద్భు తం అన్నారు. సరైన డేటా మన చేతిలో ఉంటే ఏదైనా చేయగలం.. ఇప్పుడు తెలంగాణ చేతిలో సంపూర్ణమైన డేటా ఉంది..తెలంగాణ అభివృద్ధికి ఇది ఎంతో తోడ్పడుతుందన్నారు రాహుల్. కులగణన నిర్వహించడం బీజేపీ సర్కర్ ఇష్టపడదు.. దేశ ముఖచిత్రాన్ని ప్రదర్శించేందుకు బీజేపీ ఇష్టపడదన్నారు.

## బండి సంజయ్, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు నాన్‌బెయిలబుల్ వారెంట్

(మొదటి పేజీ తరువాయి)

జారీ చేసింది. హుజూరాబాద్ ఎన్నికల ప్రచారానికి సంబంధించి నమోదైన కేసులో కోర్టు ఎదుట హాజరు కావాలని ఎన్నిసార్లు నోటీసులు పంపినా బండి సంజయ్ హాజరు కాకపోవడంతో కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ప్రస్తుతం వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ఉన్నందున వ్యక్తిగత హాజరుకు మరికొంత సమయం కావాలని కొరుతూ బండి సంజయ్‌న్యాయవాది రీకాల్ పిటిషన్ దాఖలు చేయడంతో పాటు ఈ నెల 30వ తేదీన హాజరైయ్యేందుకు అనుమతి కోరనున్నారు. మరోక కేసులో రాష్ట్ర మంత్రికి సైతం నాన్‌బెయిలబుల్ వారెంట్ జారి అయింది. రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై ఎన్నికల సందర్భంగా నేరేడుచర్ల పోలీస్ స్టేషన్లలో కేసు నమోదైంది. ఈ కేసు విచారణకు మంత్రి ఉత్తమ్ గైర్హాజరు కావడంతో నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. కాగా, ఇప్పటికే ఈ కేసును కొట్టివేయాలంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.

## సాగర్ కుడికాల్వ నుంచి ఎపికి నీరు విడుదల

- అనుమతులు లేకుండా నీటి విడుదలపై అభ్యంతరం
- కెఆర్‌ఎంబికి ఫిర్యాదు చేసిన తెలంగాణ



**హైదరాబాద్,జులై 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీశైలం జలాశయం నిండక ముందే వచ్చిన వరదను వచ్చినట్టే నీటిని తరలించుకుపోతున్న ఏపీ దృష్టి ఇప్పుడు నాగార్జున సాగర్ పై పడిందని, కేఆర్ఎంబీ అనుమతి లేకుండా తాగు అవసరాల పేరుతో సాగర్ కుడి కాలువకు నీటిని విడుదల చేసుకున్నారు. దీనిపై తెలంగాణ కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేసింది. 2023 నవంబర్ 30న ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఏపి అధికారులు పోలీస్ బలగాలతో నాగార్జున సాగర్ ప్రాజెక్టు పై దౌర్జన్యంగా ప్రవేశించి ఏపీ వైపు నుంచి 13 గేట్లు- తమ ఆధీనంలోకి తీసుకున్నారు. దీంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వాణ పై తెలుగు రాష్ట్రాల మధ్య వివాద రగిలింది. సాగర్ ప్రాజెక్టు సమస్యను పరిష్కరించేందుకు కేఆర్ఎంబి కృష్ణా రివర్ యాజమాన్యం బోర్డు రంగంలోకి దిగింది. నీటి వాటాల వాడకంపై తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాన్ని సద్దుమణిగేలా నీటి ఇరు రాష్ట్రాలకు నీటి వాటాలు కేటాయింపు నిర్వహించారు. దీంతోపాటు- ప్రాజెక్టు నిర్వహణ విషయంలో సైతం ప్రాజెక్టు 26 గేట్లలో తెలంగాణ వైపున్న13 గేట్లను తెలంగాణ అధికారులు ఏపీ వైపు ఉన్న 13 గేట్ల నిర్వహణ ఆయా రాష్ట్రాల అధికారులే మైం-టైన్ చేసేలా కేఆర్ ఎంబీ ఆదేశాలను జారీ చేసింది. అప్పటినుంచి భద్రత విషయంలో కేంద్ర సీఆర్పిఎఫ్ బలగాలు నాగార్జున సాగర్ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో తమ ఆధీనంలోకి తీసుకున్నారు. సుమారు 18 నెలల పాటు- ఇటు- తెలంగాణ అటు- ఏపీ వైపు భద్రత బలగాలు డ్యాం పై విధులు నిర్వహిం చారు. సాగర్ ప్రాజెక్టు పై నెలకొన్న ప్రాజెక్టు నిర్వహణ, భద్రత, నీటి వాటాల పంపకం, మరమ్మ తుల వంటి విషయంలో కేఆర్ ఎంబీ తీసుకుని నిర్ణయాలకు ఆదేశాలకు ఇరు రాష్ట్రాలు కట్టుబడి పని చేస్తున్నాయి. కానీ తాజాగానిన్న ఏపీ అధికారులు కేఆర్ ఎంబీ నిబంధనలను ఉల్లంఘించి నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి కుడికాలువకు అక్రమంగా నీటిని వదిలారు. దీంతో మరోసారి తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదం రేకెత్తింది. సాగర్ కుడి కాల్వకు అక్రమ నీటి తరలింపును వెంటనే ఆపాలని కోరుతూ తెలంగాణ ఇరిగేషన్ అధికారులు కృష్ణా రివర్ బోర్డు కు ఫిర్యాదు చేశారు.

## కెటిఆర్‌కు సిఎం జన్మదిన శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ సీఎంవో అధికారిక 'ఎక్స్' ఖాతాలో పోస్టు పెట్టారు. అలాగే కేటీఆర్‌కు ఆయన చెల్లెలు, ఎమ్మెల్సీ కవిత జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 'అన్నయ్య.. కేటీఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు' అని ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇదిలావుంటే కేటీఆర్ జన్మదిన వేడుకలు తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. పార్టీ నేతలు, కార్యకర్తల మధ్య కేటీఆర్ కేక్ కట్ చేశారు. వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తెలంగాణ భవన్‌కు తరలివచ్చి ఆయనకు బర్త్‌డే విషెస్ తెలిపారు. వారందరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తనను అభిమానించే వారి ప్రేమ, ఆశీర్వాదాలతో మరింత ఉత్సాహంగా ప్రజాసేవలో పాల్గొంటానని చెప్పారు. ఈ వేడుకల్లో మాజీ మంత్రులు మల్లారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదితరులు పాల్గొన్నారు. పుట్టినరోజు సందర్భంగా కేటీఆర్ తన తల్లిదండ్రులు కేసీఆర్, శోభ ఆశీర్వాదం తీసుకున్నారు. తన సతీమణి శైలిమ, కుమారుడు హిమాన్షుతో కలిసి వెళ్లి కేసీఆర్‌ను కలిశారు.

## 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

డేటా సెంటర్లు, గ్లోబల్ క్యాపబిలిటీ- సెంటర్లు, ఏఐ ల్యాబ్‌లు, ఏరోస్పేస్ క్లస్టర్లలో వేగవంతమైన వృద్ధి నమోదవుతోంది. ఏడాదన్నర వ్యవధిలో కొత్తగా 3.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించాం. 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో యూఏఈకి తెలంగాణ ఎగుమతులు 2.5 రెట్లు-పెరిగాయి. ఇందులో ఫార్మా, ఏరోస్పేస్, డిజిటల్ సేవలు, ఫుడ్ ప్రాసెసింగ్ కీలక పాత్ర పోషించాయి. ఇప్పటికే యూఏఈకి చెందిన లులు గ్రూప్, డీపీ వరల్డ్, నాఫ్కో వంటి కంపెనీలు ఇక్కడ పెట్టు-బడులు పెట్టాయి. మరింత మంది పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి. యూఏఈ మాదిరిగానే తెలంగాణ కూడా సమయం, నమ్మకం, పరివర్తనకు విలువ ఇస్తుంది. ఇక్కడ ఏఐ, లైఫ్ సైన్సెస్, గ్రీన్ హైడ్రోజన్, లాజిస్టిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆగ్రో ఎగుమతులు, ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీ రంగాల్లో మంచి అవకాశాలు ఉన్నాయని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు.

## దేశానికి దిశ చూపేలా తెలంగాణ కులగణన

(మొదటి పేజీ తరువాయి)

జరిగింది. ఇది 88 కోట్ల పేజీల్లో నిక్షిప్తమైంది. ప్రధాని మోదీకి బీసీలపై నిజమైన ప్రేమ లేదు. కొన్ని విషయాల్లో మోదీ సర్కార్ దిగివచ్చేలా రాహుల్‌గాంధీ పోరాటం చేశారు. ఆయన పోరాడినందువల్లే మూడు రైతు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. కులగణన చేసేందుకు కూడా దిగి వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగాప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన కన్వర్టెడ్ ఓబీసీ అంటూ కామెంట్స్ చేశారు. కన్వర్టెడ్ అయిన మోడీ బీసీల కోసం ఏం చేయరని విమర్శించారు. బీజేపీ మాతృసంస్థ ఆర్‌ఎస్ఎస్ కుల గణనకు వ్యతిరేకమని ఆరోపించారు. భారత్ జోడో యాత్రలో కుల గణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన మాట ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కుల గణన సర్వే విజయవంతంగా నిర్వహించామన్నారు. రాహుల్ గాంధీ మాటే తమకు లక్ష్మణ రేఖ అని స్పష్టం చేశారు. దేశానికి ఒక దిశను చూపించేలా కులగణన సర్వే చేశామని.. తద్వారా కుల గణనపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. మొదటి నుంచి క్యాస్ట్ సెన్సస్‌కు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని తెలంగాణలో విజయవంతంగా కుల గణన పూర్తి చేసి మన దారిలోకి తీసుకొచ్చామని చెప్పారు. చివరకు జనగణనలో కుల గణన చేసేలా ప్రధాని మోడీ అంగీకరించక తప్పని పరిస్థితి తెచ్చామన్నారు. మొత్తానికి మోడీని రాహుల్ గాంధీ రూట్లోకి తీసుకురాగలిగామని.. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్త జనగణనలో కుల గణన చేయాలని నిర్ణయించడం రాహుల్ గాంధీ సక్సెస్ అని అన్నారు. తెలంగాణ మోడల్ ను వివిధ రాష్ట్రాల్లో ఎంపీలు చెప్పాలనదే మా ఆలోచన అని.. అందుకోసమే ఈ పవర్ పాయింట్ ప్రజంటేషన్ అన్నారు. కులగణన కేవలం సర్వేనే కాదని.. ఇది సొసైటి మెగా హెల్త్ చెకప్ అని అభివర్ణించారు. కుల గణన సర్వే ఆధారంగా తెలంగాణలో బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామని.. ఇందుకు ఉద్దేశించిన మూడు బిల్లులను అసెంబ్లీలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లుల ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని మీరే ఒప్పించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంపై పార్లమెంట్లో మీరు కొట్లాడండి.. బయట జంతర్ మంతర్ దగ్గర మేం కొట్లాడుతామన్నారు. కులగణనపై సోనియా గాంధీ ఇచ్చిన లేఖ నాకు సర్వస్వమని అన్నారు. కుల గణన సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వివరాలు ఇవ్వలేదని.. వారి ముగ్గురిని తెలంగాణ జనభా నుంచి తీసేశామన్నారు. అంతకుముందు తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే ఇవాళ దేశానికి దిక్సూచిగా మారిందని అన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు రాష్ట్రం అధికారంలోకి రాగానే కులగణన చేపట్టామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి 150 ఇళ్లను ఒక బ్లాక్‌గా విభజించి సమగ్రమైన సర్వే నిర్వహించినట్లు- వివరించారు. కాంగ్రెస్ ఒత్తిడితో దేశవ్యాప్తంగా కులగణన చేసేందుకు కేంద్రం దిగి వచ్చిందని తెలిపారు.

## భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

- ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రుల సంతకాలు
- బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కిస్తుందన్న మోడీ

**లండన్,జులై 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత్-బ్రిటన్ మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఒప్పందంపై ఇరు దేశాలు సంతకాలు చేశాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దీని ద్వారా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు- ఇరు దేశాల మధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా. ఒప్పందం అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో విజన్-2035 లక్ష్యంగా సాగుతున్నాం. ఏఐ, సైబర్ సెక్యూరిటీ- వంటి అంశాల్లో కలిసి సాగుతాం. బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కనుంది. ఆరు బ్రిటన్ యూనివర్సిటీ-లు భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు-చేస్తున్నాయి. పహల్గాం ఘటనను ఖండించిన బ్రిటన్ ప్రధానికి ధన్యవాదాలు. ఉగ్రవాదం విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు అవకాశమే లేదు.ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేసేవారి పట్ల కఠినంగా ఉంటాం. పలు దేశాల మధ్య తలెత్తుతున్న ఉద్రిక్తతల పట్ల ఆందోళన చెందుతున్నాం. ప్రపంచదేశాల మధ్య శాంతి నెలకొల్పే విషయంలో భారత్-బ్రిటన్‌లు కలిసి ముందుకు సాగుతాయి. ఇది విస్తరణవాదానికి కాలం కాదు.. ఇది శాంతికి సమయం. అహ్మదాబాద్ విమాన దుర్ఘటన మృతుల్లో బ్రిటన్‌లోని ఎన్నారైలు ఉన్నారు. మృతులకు మరోసారి సంతాపం తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఎన్నారైలు భారత సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుతున్నారు. క్రికెట్ అంటే ఓ ఆట కాదు... ఆదో పాషన్. క్రికెట్ తరహాలో భారత్-



బ్రిటన్ దీర్ఘకాల భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నాం. బ్రిటన్ ప్రధాని ఆతిథ్యానికి ధన్యవాదాలు. దాని గురించి చింతించకండి అని పేర్కొన్నారు. జరిగిన దానికి అనువాదకురాలు క్షమాపణలు చెప్పగా.. పర్లేదరటూ పరిస్థితిని చక్కదిద్దారు. ఇదంతా గమనించిన బ్రిటన్ ప్రధాని స్టార్మర్ చిరునవ్వులు చిందించారు. 'సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం' పేరుతో చేసుకున్న ఒప్పందంపై ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు సంతకాలు చేశారు. దీని ద్వారా భారత్- బ్రిటన్ ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు- ఇరుదేశాల మధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా.

## తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. తెలంగాణ సీఎం, డిప్యూటీ- సీఎం, మంత్రిమండలి, ఎంపీలకు ఖర్గే ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మల్లికార్జున ఖర్గే పోస్ట్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమాన్ని ప్రారంభించిందని చెప్పుకొచ్చారు. బలహీన వర్గాల కోసమే ఈ న్యాయ పోరాటమని నొక్కిచెప్పారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతర పోరాటం చేస్తోందని ఉద్ఘాటించారు. దశాబ్దాలుగా పక్కకు నెట్టివేయబడిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల ప్రజల గళంగా కాంగ్రెస్ పనిచేస్తోందని మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు.దేశ జనాభాలో మెజార్టీ సంఖ్య అయినా... కార్పొరేట్ బోర్డులు, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసీ, ఉన్నత విద్యాసంస్థల్లో వర్ణహీనత కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర విశ్వ విద్యాలయాల్లో కూడా అన్యాయం జరుగుతోందని.. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించారని గుర్తుచేశారు. దేశ వ్యాప్తంగా జాతీయ కుల గణాంకాల సమీక్ష జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ప్రజల ఒత్తిడితోనే కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. కానీ, 50 శాతం రిజర్వేషన్ పరిమితిని తొలగించలేదు. ఢిల్లీలో ఏఐసీసీ నేత మల్లికార్జున ఖర్గే నివాసంలో ఆయనతోపాటు- రాహుల్ గాంధీని తెలంగాణ నేతలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చలు చేపట్టారు. అంతేకాకుండా 50శాతం రిజర్వేషన్ నిబంధనను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రజల ఒత్తిడికి లోనై కుల గణన నిర్వహించేందుకు అంగీకరించినా, 50 శాతం పరిమితిని తొలగించడానికి సిద్ధంగా లేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా సంస్థలలో ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్లు సిఫారసు చేసిందని.. ప్రస్తుతం ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తున్నదని ఆయన గుర్తు చేశారు.

## భారత టెక్కీలను దూరం పెట్టండి

- అమెరికన్లకు ఉద్యోగాలపై ఫోకస్ పెట్టాలి
- గూటుల్, మైక్రోసాఫ్ట్‌లకు ట్రంప్ సూచన

**వాషింగ్టన్,జులై 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి మేటి టెకీ కంపెనీలకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. విదేశీ ఉద్యోగులను తీసుకోవడం ఆపేయాలన్నారు. ముఖ్యంగా ఇండియా లాంటి దేశం నుంచి టెకీలను రిక్రూట్ చేసుకోవద్దు అన్నారు. వాషింగ్టన్‌లో జరిగిన ఏఐ సదస్సులో ఆయన మాట్లాడారు. అమెరికా కంపెనీలు స్వదేశంలో ఉద్యోగాలు క్రియేట్ చేయడంపై ఫోకస్ పెట్టాలన్నారు. చైనాలో ఫ్యాక్టరీలు నిర్మించడం కానీ, భారతీయ టెకీ ఉద్యోగులను రిక్రూట్ చేయడం లాంటివి వద్దన్నారు. టెకీ కంపెనీలు ప్రదర్శిస్తున్న గ్లోబల్ మైండ్‌సెట్‌ను ఆయన విమర్శించారు. ఇలాంటి విధానం వల్ల అనేక మంది అమెరికన్లు ఇబ్బంది పడుతున్నట్లు- చెప్పారు. అమెరికా స్వేచ్ఛను వాడుకుని




కొన్ని టాప్ కంపెనీలు అధిక లాభాలు గడించినట్లు- తెలిపారు. ఆ కంపెనీలు విదేశాల్లో ఎక్కువగా పెట్టు-బడి పెట్టాయన్నారు. ట్రంప్ అధ్యక్ష హయంలో ఇక రోజులు ఉండవని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వైట్ హౌస్ యాక్షన్ ఎ÷-లాన్ సహా కృత్రిమ మేధకు సంబంధించిన మూడు కార్యనిర్వాహక ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు. ఈ సందర్భంగా డోనాల్డ్ ట్రంప్ అమెరికా కొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బ్లూప్రింట్ ను విడుదల చేశారు. కీలక సాంకేతిక పరిజ్ఞానంలో చైనాపై అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగించే ప్రయత్నంలో పర్యావరణ నిబంధనలను సడలించడం, మిత్ర దేశాలకు కృత్రిమ మేధ ఎగుమతులను విస్తరించడం లక్ష్యంగా ఈ కొత్త కృత్రిమ మేధ బ్లూప్రింట్ ను ట్రంప్ విడుదల చేశారు. 21వ శతాబ్దాన్ని.. ఏఐ నిర్వచించే పోరాటంగా అభివర్ణించిన ట్రంప్.. చైనాతో సాంకేతిక ఆయుధ పోటీని వివరిస్తూ ఈ ప్రణాళికను విడుదల చేశారు.

## గోదావరి వద్ద పెరుగుతున్న నీటిమట్టం

**భద్రాచలం,జులై 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువ నుంచి వస్తున్న ప్రవాహంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతోంది. భద్రాచలం వద్ద గురువారం ఉదయం గోదావరి నీటిమట్టం 21 అడుగుల వద్ద



ప్రవహిస్తోంది. నీటిమట్టం పెరగడంతో దుమ్ముగూడెం మండలం పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం వరద నీటిలో మునిగింది. సీతమ్మ వాగులోకి నీరు చేరడంతో నార చీరల ప్రాంతానికి పర్యాటకులను ఆపివేశారు. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ నుంచి వస్తున్న వరదతో నీటిమట్టం పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మరోవైపు గోదావరి తీరంలో ప్రజలను అప్రమత్తం చేశారు.

# విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతగా ఉండాలి

**● హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ● ఆరెపల్లిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





**హనుమకొండ జులై 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** హాస్టల్ లో విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం ఆరెపల్లి లోని గిరిజన ఆశ్రమ గురుకుల బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. తరగతులు సందర్శన సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడగా తమకు మరికొన్ని పాఠ్య పుస్తకాలు రావాల్సి ఉందని విద్యార్థులు చెప్పడంతో వెంటనే పాఠ్య పుస్తకాలు అందించాలని ఎంఈవో ను ఆదేశించారు. మెనూ ఎలా ఉంటుందని విద్యార్థులను కలెక్టర్ అడిగారు. స్టోర్ రూంలో ఉన్న నిత్యావసరాలను తనిఖీ చేశారు. పలు రికార్డులను తనిఖీ చేశారు. భోజన శాలలో విద్యార్థులకు వండిన అన్నం, కూరలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ స్టోర్ రూమ్ లో సరిపోను నిత్యావసరాలను అందుబాటులో ఉంచాలన్నారు. కూరగాయలను ఎక్కువగా ఉండేలా చూసుకోవాలని, విద్యార్థులకు అందించే భోజన పదార్థాలు తాజాగా, వేడిగా రుచికరంగా ఉండాలని వార్డెన్ ను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని ఏఎన్ఎం ను ఆదేశించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ప్రేమకళ, దామెర ఎంపీడీవో కల్పన, ఏటిడివో రూపా దేవి, ఏవో నాగ సాగర్, ప్రధానోపాధ్యాయుడు సురేందర్ రెడ్డి, వార్డెన్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు






**వరంగల్, జూలై 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పోచం మైదాన్ లో గ్రేటర్ వరంగల్ తొలి మేయర్ మరియు వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ నేతృత్వంలో పార్టీ శ్రేణులు భారీ స్థాయిలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి,వేదికపై ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి, పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ, కేటీఆర్ కేవలం నాయకుడే కాకుండా, ఈ తరం యువతకి మార్గదర్శి. ఆయన దూరదృష్టి, ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత, ప్రతి రంగానికీ అందించిన ప్రోత్సాహం రాష్ట్ర అభివృద్ధికి మేలుకొనిపోతున్న శుభసూచకం. ప్రజల మన్ననలు పొందిన నేత మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో కార్పొరేటర్లు మరియు మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు ఇన్చార్జిలు మహిళా నాయకురాలు యువజన నాయకులు మరియు పెద్ద సంఖ్యలో బి ఆర్ఎస్ కార్యకర్తలు, పాల్గొని కేటీఆర్ పట్ల తమ అభిమానాన్ని, అంకితభావాన్ని వ్యక్తపరిచారు.

# ప్రజలకు మెరుగైన సేవలందించి ఆరోగ్య జిల్లాగా మార్చాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




**హనుమకొండ జూలై 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** గురువారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు జిల్లా లో జరుగు ఆరోగ్య కార్యక్రమాలపై పి పి టి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరాల వివరాలు తెలుసుకొని వారు చేయు ఆరోగ్య కార్యక్రమాలపై విపులంగా చర్చించి తగిన సూచనలు చేశారు. ముందుగా ఆర్ బి ఎస్ కే సిబ్బంది అందించే సేవలపై మాట్లాడుతూ జిల్లాలో పాఠశాలలో అంగన్వాడి సెంటర్లో పిల్లలను పరీక్షలు చేసి వారికి ఆరోగ్యం పై తగిన అవగాహన కల్పించి తగిన చికిత్సలు అందించాలని కోరారు. కిషోర్ బాల బాలికలకు ప్రారంభించబోయే కార్యక్రమాలను ప్రతి మూడు నెలలకు ఒకసారి పరీక్షలు నిర్వహించి వారిలో ఉన్న ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించి తగిన చికిత్సలు అందించాలన్నారు. వైద్యాధికారులు ప్రతి శనివారం పాఠశాలను సందర్శించి పిల్లలకు స్ఫూర్తి కార్యక్రమం పై అవగాహన కల్పించి వారిని మానసికంగా మంచి పౌరులుగా తయారు చేయడానికి కృషి చేయాలని అన్నారు. జిల్లాలో క్షయ వ్యాధి గ్రస్తులను గుర్తించి తగిన చికిత్సలు అందించి ఆరోగ్యంపై అవగాహన, పౌష్టిక ఆహారము తీసుకునేటట్లు ప్రోత్సహించాలని కోరారు. టీ హబ్ లో నిర్వహించే పరీక్షలు సకాలంలో చేరవేసి వ్యాధులకు అనుకూలంగా చికిత్స అందించాలని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలు ప్రజలకు అందేటట్లు అవగాహన కల్పించి సేవలు పెంచాలని సూచించినారు. ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ నిరంతరము పర్యవేక్షించి లక్ష్యాన్ని సాధించాలని, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల స్థలాలను గుర్తించి కేటాయించిన బడ్జెట్ ప్రకారము సంబంధిత అధికారులతో సమన్వయ పరచుకొని భవనాల నిర్మాణాలు పూర్తి అయ్యేటట్టు చూడాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో ల్యాబ్ సేవలు విస్తృతం చేసి ప్రజల ఆరోగ్య సమస్యలపై పరీక్షలు నిర్వర్తించి తగిన చికిత్సలు అందించాలన్నారు. వర్షాకాలంలో సంక్రమించే అంటువ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు తీవ్రమైన నీళ్ల విరేచనాలు మొదలగు వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని, సమస్యలు ఉన్న ప్రజలకు వెంటనే తగిన పరీక్షలు చికిత్సలు అందించాలని సూచించారు. జిల్లాలో కుష్టి వ్యాధి లక్షణాలు ఉన్న వారిని స్క్రీనింగ్ చేసి తగిన చికిత్సలు అందించాలని తెలిపారు. మానసిక సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి జిల్లా సైకియాట్రిస్ట్ ద్వారా తగిన కౌన్సిలింగ్ నిర్వహించి చికిత్సలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవీందర్, డాక్టర్ ఆచార్య, డాక్టర్ అర్చన, డాక్టర్ విజయకుమార్, మోహన్ సింగ్, ఆరోగ్యశ్రీ డిస్టిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ నిఖిల్ స్వరూప్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు బస్తీ దవాకాన డాక్టర్లు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, ఫిజియోథెరపీ డాక్టర్ నరసింహారెడ్డి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, డిపిఓ అర్చన, డిడిఎం నిఖిల్ రెడ్డి, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టెవాడ నూతన ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కరుణాకర్



**వరంగల్, జూలై 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మట్టెవాడ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్ స్పెక్టర్ కరుణాకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. 2007 సంవత్సరం ఎస్.ఐ బ్యాచ్ కు చెందిన కరుణాకర్ ఖమ్మం ఉమ్మడి జిల్లాలో ఎస్. ఐ గా పని చేశారు. ఇన్స్ స్పెక్టర్ గా ఇంటెలిజెన్స్, సైబర్ క్రైం విభాగాల్లో పనిచేయడం పాటు, వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో హన్మకొండ, మహిళా పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించారు.

# ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం





**కురవి జూన్ 25(పి.సి.డబ్ల్యూ న్యూస్)** మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల ఉద్యానవన వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ అంతర పంటగా కోకో పంట సాగు పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆత్మ మరిపెడ డివిజన్ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఆయిల్ ఫామ్ అప్పుగా మార్చాలని నిశ్చయంతో పనిచేస్తుందని, మిరప పత్తి పంటలతో పోల్చుకుంటే రైతులకు శ్రమ తక్కువ, పెట్టుబడి తక్కువ అత్యధిక లాభాలను గడించే అవకాశాలు ఆయిల్ ఫామ్ సాగు వల్ల లభిస్తుందని, దానితోపాటు అంతర పంటగా కోకో పంటను వేయడం వల్ల అత్యధిక వాన్ని గడించడమే కాకుండా తేమను కాపాడుతూ భూమిలో సారాన్ని పెంచే అవకాశం ఈ పంటతో కలుగుతుందని, ప్రభుత్వం ఇచ్చే రాయితీలను తీసుకొని ఆయిల్ ఫాం సాగు చేయాలని కోరారు. ఆయిల్ ఫామ్ సాగుతో అధిక రాబడి పొందిన మేక వెంకట్ రెడ్డి కు చెక్కునుఅందజేయడం జరిగినది .ఉద్యానవన జిల్లా అధికారి మరియన్న, ఎంపీడీవో వీరబాబు మండల వ్యవసాయ అధికారి నరసింహారావు, వ్యవసాయ, ఉద్యానవన అధికారులు రైతులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణులకు పౌష్టికాహారం అందించాలి

**● హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
**● హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ అనుబంధ విభాగాలు, శాఖా పరమైన అంశాలపై సమీక్షా సమావేశం**




**హన్మకొండ జులై 24(పిసిడబ్ల్యు న్యూస్):** అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణులకు పౌష్టికాహారం అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖకు అనుబంధంగా ఉన్న బాల రక్షా భవన్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, సఖి వన్ స్టాప్ సెంటర్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం, చైల్డ్ హెల్ప్ లైన్ - 1098, పరకాల, భీమదేవరపల్లి, హనుమకొండ ఐసిడిఎస్ సిడిపివోలు, సూపర్వైజర్ల తో శాఖా పరమైన అంశాలపై కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూమహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అనుబంధ సంస్థలు ముఖ్యంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అంగన్వాడి కేంద్ర లబ్ధిదారులకు అందించే సేవలు ప్రణాళిక ప్రకారం అందించాలన్నారు. గర్భిణులు ఎంత బరువు ఉన్నారు, ఎంత రక్త శాతం పెరుగుతున్నారనే వివరాలను నమోదు చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు తరచుగా వస్తున్నారా లేదా అనే వివరాలతో పాటు క్షేత్ర స్థాయిలో విచారించి ఆ వివరాలను అందజేయాలన్నారు. పలు అంశాలలో తక్కువగా అంగన్వాడి కేంద్రాలను సిడిపివోలు సందర్శించి వాటి బలోపేతానికి చర్యలు చేపట్టాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారుల సంఖ్య పెరగాలని అన్నారు. ఆయా గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్న చిన్నారుల సంఖ్య, ప్రభుత్వ పాఠశాలలకు ఎంతమంది వెళ్తున్నారు, ప్రైవేటు పాఠశాలలకు ఎంతమంది వెళు న్నారని వివరాలను నమోదు చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలను లోప పోషణ లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. బాలల పరిరక్షణ విభాగం, శిశు గృహకు సంబంధించిన అవసరాలను అడిగి తెలుసుకొని సత్వర చర్యలకు సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జె. జయంతి, సిడిపివోలు విశ్వజ, స్వాతి, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్ అవంతి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్, పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ టి సుమలత, పర్యవేక్షణ అధికారులు బి, భాగ్యలక్ష్మి, కళ్యాణి, సరిత, సూపర్వైజర్లు అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కారించాలి: కలెక్టర్

**హనుమకొండ జులై 24 పి (పిసిడబ్ల్యూ న్యూస్):** భూ భారతి రెవిన్యూ సదస్సులో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తహసీల్దార్ లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో మండల తహసీల్దార్ లతో భూ భారతి, రెవిన్యూ సదస్సు లో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియర్ చేయాలని అన్నారు. భూభారతి రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను కేటగిరీల వారీగా విభజిస్తూ సత్వరమే వాటిని ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. ఆగస్టు 15 నాటికి అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన భూ భారతి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలి అన్నారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరపాలన్నారు. అవసరమైన రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. రెవిన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, ఆర్డీవో లు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి కలెక్టరేట్ ఏఓ విశ్వ ప్రసాద్, తహసీల్దార్ లు పాల్గొన్నారు.



# భారీ వర్షానికి కూలిన హజ్రత్ షేర్ అలీ బాబా దర్గా ప్రహరీ గోడ..



**కరీంనగర్ జిల్లా జూలై 24(పిసిడబ్ల్యూ న్యూస్):** గురు వారం సాయంత్రం 5గంటలకు కరీంనగర్ శివారు కేబుల్ బ్రిడ్జిని ఆనుకొని ఉన్న హజరత్ షేర్ అలీ బాబా దర్గా ప్రహరీ గోడ పలుచోట్ల భారీ వర్షానికి కూలి పోయింది. ప్రహరీ గోడ కులేటప్పుడు అక్కడ ఎవరూ లేనందున ఎటువంటి ప్రమాదం సంభవించలేదు, పక్కా ప్రహరీ గోడ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి తోడ్పాటు అందించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని, దర్గా కమిటీ సభ్యులు కోరారు. దర్గాలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అన్యాక్రాంతానికి గురవుతున్న దర్గా భూమిని కాపాడేందుకు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు అప్రమత్తంగా ఉండాలి

**- రామడుగు ఎస్ఐ కె.రాజు**



**రామడుగు,జూలై 24(పీసీడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా ప్రస్తుతం రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మరియు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ హెచ్చరికలను గమనిస్తూ అవసరమైతే తప్ప రోడ్డు ప్రయాణాలు చేయవద్దు ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు వరద ముంపునకు గురయ్యే రోడ్లు వంతెనలు మీదుగా ప్రయాణించవద్దు. తెగిపడిన విద్యుత్ తీగలు కరెంటు స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లకు దూరంగా ఉండండి వాటిని తాకవద్దు .ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే విద్యుత్ సిబ్బందికి లేదా 100 డయల్ కి తెలియజేయండి. ఎత్తైన ప్రదేశాల్లో ఫోన్లు మాట్లాడడం,ఎడ్ల బండ్లు, ద్విచక్ర వాహనాలు నడపడం మానుకోండి. శిథిలావస్థలో ఉన్న ఇంటిలో నివసించవద్దు.చేపలు పట్టడానికి కానీ, ఇతర అవసరాలకు కోసం కానీ కెనాల్ వద్దకి వెళ్ళరాదు. ఇతర తగు జాగ్రత్తలు తీసుకోవాలని మరియు తగిన సమాచారం ఇవ్వాలని రామడుగు ఎస్ఐ రాజు తెలియజేయడమైనది SI sir Ramadugu -8712670767

## మాజీ జెడ్పీటిసి బండి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు



**కురవి జూలై 24(పి.సి.డబ్ల్యూ న్యూస్):**డిప్యూటీ స్పీకర్ ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో గురువారం కురవి మండల కేంద్రంలోని ఓం ఫంక్షన్ హాల్ లో జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కురవి మండల మాజీ జడ్పీటిసి బండి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బండి వెంకటరెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు సంతోషంగా మరో 40 సంవత్సరాలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంల కురవి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్, కురవి శ్రీ వీరభద్ర స్వామి ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి, మహబూబాద్ మార్కెట్ చైర్మన్ సుధాకర్ నాయక్,ఓడిసియంఎస్ మాజీ చైర్మన్ నూకల వేణుగోపాల్ రెడ్డి, బండి లక్ష్మారెడ్డి, బాదావత్ రాము నాయక్, బండి శీను, అంబటి వెంకటనారాయణ, బాలగాని శ్రీనివాస్ గౌడ్, మోహన్ రావు, రజనీకాంత్, రాజేందర్, శరత్, గుండ్రాతిమడుగు తాజా మాజీ సర్పంచ్ జంగిలి హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ 44వ డివిజన్‌కు మున్సిపల్ కమిషనర్ పర్యటన....

**-ఎక్స్ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్(మార్షల్)...**




**కరీంనగర్ టౌన్,జూలై24(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో భారీ వర్షాల కారణంగా కరీంనగర్ లోని 44వ డివిజన్ లోగల సాహేత్ నగర్, శర్మనగర్, సాయి నగర్,లోని లోతట్టు ప్రాంతాల లో, వర్షం కారణంగా పెద్ద డ్రైన్, తెగి ఇండ్లలోకి నీళ్లు రావడం తో నివాసులు ఆందోళన చెందుతున్నారు. డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్ పిలుపుమేరకు మున్సిపాల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డివిజన్లో పర్యటించి అక్కడి పరిస్థితులను చూసి మున్సిపల్ ఇంజనీర్ విభాగం వారికి తక్షణమే డ్రైన్, మరియు రోడ్డు మరమ్మతు పనులను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. స్థానిక కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్ తో పాటు డివిజన్ పెద్దలు, యువకులు అందరూ పాల్గొన్నారు.

# బయటపడుతున్న స్మార్ట్ సిటీ నాణ్యత వైఫల్యాలు..

- **గత పాలకవర్గ నిర్వాకం వల్లే నగర ప్రజలకు కష్టాలు..**
- **తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడానికి అధికారులపై నిందలా..**
- **దొంతి గోపి, 30వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కరీంనగర్**






**కరీంనగర్ టౌన్ జులై 24(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న నగరంలోని 30వ డివిజన్ మారుతినగర్ కు చెందిన పలు ప్రాంతాలను నేడు డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతి గోపి కరీంనగర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొయ్యాడ వేణుతో పాటు పలువురు యువకులతో కలిసి సందర్శించడం జరిగింది, డివిజన్ ప్రజలు చెప్పిన పలు రోడ్లు మరియు డ్రైనేజీ సమస్యలను టెలిఫోన్ ద్వారా సంబంధిత డివిజన్ వార్డ్ ఆఫీసర్ మరియు మున్సిపల్ జవాన్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా దొంతి గోపి మాట్లాడుతూ.. నగరంలో అభివృద్ధి పనుల పేరుతో బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు ఉమ్మడిగా చేపట్టిన నాణ్యతలేని స్మార్ట్ సిటీ పనుల వైఫల్యాలు నేడు నగర ప్రజలకు నరకం చూపిస్తున్నాయని, కేవలం ఎన్నికల ఓట్ల రాజకీయాలలో భాగంగా అభివృద్ధి పేరుతో అవినీతి సొమ్ము దాచుకోవడానికి నాణ్యతలేని పనులు చేపట్టడం వల్ల నేడు నగరంలో కురుస్తున్న వర్షాలతో కరీంనగర్ కార్పొరేషన్ జలదిగ్బంధనం అయిందని పేర్కొన్నారు, అయితే ఇది అధికారుల నిర్లక్ష్యం అంటూ బిజెపి నేత మాజీ మేయర్ వై సునీల్ రావు తమ వైఫల్యాన్ని కప్పించుకునే ప్రయత్నం చేయడం విడ్డూరంగా ఉందని, కోట్లు ఖర్చుపెట్టి నగరంలో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణాలు, ఐలాండ్ ల నిర్మాణాలు, అండర్ గ్రౌండ్ మంచినీటి పైప్ లైన్ల నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం, సరైన ప్రణాళికలు రూపొందించకపోవడం వల్లనే నేడు వరద నీరు రోడ్లపైకి వచ్చి జనజీవనం అస్తవ్యస్తంగా మారిందని, గతంలో నగరంలోని స్మార్ట్ సిటీ అభివృద్ధి పనుల్లో అవినీతి నెలకొందని, దానిపై విచారణ జరిపించాలని బిఆర్ఎస్ నేతలు నాటి బిఆర్ఎస్ ప్రభుత్వానికి , ఎంపీ బండి సంజయ్ కి ఫిర్యాదు చేసినా, లోపాయికారి ఒప్పందంతో ఎవరూ స్పందించలేదని గుర్తు చేశారు, తమ స్వప్రయోజనాల కోసం నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టడం, పలు ప్రాంతాల్లో చేపట్టని పనుల పేరుతో నిధులు స్వాహా చేయడం ఈ విధంగా కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేసినారని మండిపడ్డారు. వరద నీరు రోడ్లపైకి, ఇండ్లలోకి రాకుండా పక్కా ప్రణాళికలు రూపొందించకపోవడంతో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా టూ టౌన్ పోలీస్ స్టేషన్, అలుగునూర్ చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా వద్ద వరద నీరు రోడ్లపై చేరడం, స్మార్ట్ సిటీ పనులకు కేరాఫ్ అడ్రస్ గా చెప్పుకుంటున్న హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఇండ్లలోకి వరద నీరు చేరడం వీటన్నింటికీ ప్రణాళిక లోపమే కారణమని స్పష్టంగా చెప్పవచ్చని అన్నారు.9 సంవత్సరాలు నగరంలో మున్సిపల్ కార్పొరేషన్ ను ఏలిన బిఆర్ఎస్ పాలకవర్గం డంపింగ్ యార్డ్ సమస్య గాని వరద నీటి సమస్య గాని ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించడంలో గాని ఎలాంటి శ్రద్ధ చూపలేదని ఎద్దేవా చేశారు.ఈ దుస్థితికి కారకులైన బిజెపి, బీఆర్ఎస్ ప్రతినిధులను ప్రజలు నిలదీయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కోరుతున్నామని అన్నారు.దొంతి గోపితో పాటు డివిజన్ ను సందర్శించిన వారిలో కోనే మహర్షి, రాజు, నవీన్, పాషా, అజయ్, రేవంత్, భువన్ తదితరులు ఉన్నారు.

## మల్లపూర్ గురుకుల పాఠశాను అకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్



**ధర్మారం,జూలై24(పీసీడబ్ల్యూ న్యూస్):** ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి మౌలిక వసతులు మధ్యాహ్న భోజన సదుపాయం వంటి తదితర అంశాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ..ధర్మారం మండలంలోని మల్లపూర్ గురుకుల పాఠశాలను ఈ రోజు సందర్శించడం జరిగిందని,విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో ఉన్న వసతులు,మధ్యాహ్న భోజనం,టాయిలెట్లు వంటి తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు స్వయంగా విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగిందని,రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని,బోజన నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడే ప్రసక్తే లేదని,పాఠశాలలో కొంత నీటి సమస్య ఉండటంతో ఒక బోర్ వేల్ కావాలని నా దృష్టికి ఉపాధ్యాయులు తీసుకురావడం జరిగిందని వెంటనే దాన్ని మంజూరు చేస్తున్నామని,వర్ష కాలం కాబట్టి విద్యార్థులకు సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున 15 రోజులకు ఒకసారి జిల్లా వైద్య బృందంతో కలసి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గారికి సూచించడం జరిగిందని,డైనింగ్ హాల్ కూడా కొంత చిన్నగా ఉంది అని చెప్పడం జరుగుతుందని,అట్టి సమస్యను కూడా వీలైంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సర్పంచ్ కుటుంబానికి అండగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, జులై 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం లక్ష్మీదేవి పల్లె గ్రామంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు రాక ఆత్మహత్యాయత్నం చేసుకున్న లక్ష్మీదేవి పల్లి తాజా మాజీ సర్పంచ్ తాళ్ల విజయలక్ష్మి భర్త రవి ప్రైవేట్ ఆసుపత్రిలో రవికి ఉచితంగా వైద్య సేవలు చేయించి మానవత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ తాళ్ల విజయలక్ష్మి భర్త తాళ్ల రవి గత పది రోజుల క్రితం క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో అప్పులు చేసి గ్రామంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించకపోవడంతో అప్పులకు వడ్డీలు పెరిగి ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొన్నాడు. చేసిన అప్పులు తీర్చే మార్గం లేక మనస్థాపానికి గురైన తాళ్ల రవి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రవిని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించి భరోసా కల్పించారు.రవి చికిత్స కోసం దాదాపు 4 లక్షల రూపాయలు ఖర్చులు కాగా ఎమ్మెల్యే సత్యం పూర్తిగా ఖర్చులు భరించి రవికి చికిత్స చేయించారు.బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన సర్పంచ్ కుటుంబం అని చూడకుండా పార్టీలకు అతీతంగా మానవత్వంతో రవికి చికిత్స చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యముకు అభినందనలు వెల్లుతాయి. తమ కుటుంబానికి అండగా నిలిచి అన్ని విధాలుగా ఆదుకున్న మేడిపల్లి సత్యం కు తాళ్ల రవి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీని గెలిపిద్దాం

- **ఎన్నికల సన్నాహాక కమిటీ ఇంచార్జి లక్ష్మారెడ్డి**






**కరీంనగర్ జిల్లా ప్రతినిధి 24 జులై (పీసిడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ని గెలిపించే విదంగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ఎన్నికల సన్నాహాక కమిటీ మండల ఇంచార్జి, కరీంనగర్ వెస్ట్ జోన్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి కార్యకర్తలకు సూచించారు. మండలం లోని కొత్తపల్లి గ్రామంలో గురువారం మండల పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల సన్నాహాక సమావేశం నిర్వహించారు. గతం లో పనిచేసిన ఎంపీటీసి, సర్పంచ్ ల వైపల్యాలను ఎండగట్టేవిధంగా ప్రతీ గ్రామం లో కార్యకర్తలు పనిచేయాలని అన్నారు. కేంద్రం లోని నరేంద్ర మోదీ ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను వివరించాలని తెలిపారు. దేశం లో అమలుపరుస్తున్న ప్రతీ సంక్షేమ పథకం గ్రామాల్లో కూడా అమలవుతున్నాయని అన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి కేవలం బీజేపీ కే సాధ్యమని అన్నారు. సరైన సమయంలో ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల పరిపాలన, అభివృద్ధి కుంటుపడిపోతున్నదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 6 గ్యారంటీల పరిస్థితి పై ప్రశ్నించాలని పేర్కొన్నారు. టీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన అవినీతి తో పాటుగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు ఎందుకు జరగడం లేదని ప్రశ్నించేందుకు బీజేపీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సూచించారు.పార్టీ సూచించిన అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, మాజీ జడ్పీటీసి ఎడ్ల జోగిరెడ్డి,బీజేవైఎం రాష్ట్ర నాయకురాలు చాడ అనితా రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, తదితరులు సమావేశం లో పాల్గొన్నారు.

## పత్రిక స్వేచ్ఛను దుర్వినియోగ పరచొద్దు

- **జర్నలిస్టులకు తహశీల్దార్ యూనియన్ నేతల విజ్ఞప్తి**
- **సమస్యాత్మక వార్తలు రాసే ముందు అధికారుల వివరణ తీసుకోండి**




**హన్మకొండ జులై 24(పిసిడబ్ల్యు న్యూస్):** ఆన్లైన్ పత్రిక విలేకరులు తప్పుడు వార్తలు రాసి మానసిక వేదనకు గురి చేస్తున్నారని హనుమకొండ జిల్లా అయినవోలు మండల తాసిల్దార్ విక్రం కుమార్ అన్నారు. గురువారం నగరంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్లో వరంగల్ జిల్లా తహసిల్దార్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజలతో మమేకమయ్యే ఏకైక శాఖ రెవెన్యూ శాఖ అని, గత ప్రభుత్వం ఇప్పటికే రెవెన్యూ ఉద్యోగులను దొంగలుగా చిత్రీకరించిందని, అయినా అవి ఏమీ పట్టించుకోకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవ చేస్తున్నామని, ఒక ఆన్లైన్ పత్రిక వారు అసత్య ప్రచురణాలు చేసి, బ్లాక్మెయిల్ కు పాల్పడుతున్నారని వారిపై మాత్రమే ఫిర్యాదు చేశామని, ఎవరికైనా తమపై అనుమానాలు ఉంటే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయవచ్చునని, కానీ ఆర్థికంగా డబ్బులు ఇస్తావా? లేదా? అని బెదిరింపులకు పాల్పడడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యానని దీంతో పోలీసులు ఆశ్రయించానని విక్రమ్ కుమార్ తెలిపారు. జర్నలిస్టులు తమకు గల పత్రిక స్వేచ్ఛను దుర్వినియోగ పరచద్దని విజ్ఞప్తి చేశారు. అలాగే తనకు మీడియా పట్ల అపారమైన నమ్మకం ఉందని, మీడియా, పత్రిక విలేకరులపై కోపంతో కాదని అయినవోలు ఎమ్మార్వో విక్రం కుమార్ తెలిపారు. మీడియా సమావేశంలో వరంగల్ తాహాసిల్దార్ ఇక్బాల్, ఖిలా వరంగల్ తాసిల్దార్ బండి నాగేశ్వరరావు, హసన్ పర్తి తాసిల్దార్ ప్రసాద్, రాయపర్తి తహసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్లు, ఆర్ఐలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. **రిమాండ్‌లో రిపోర్టర్లు...**రెండు రోజుల క్రితం ఐనవోలు తహసిల్దార్ ను 2 లక్షల రూ.ల డబ్బులు డిమాండ్ చేసిన విషయంలో పోలీసులకు పిర్యాదు చేయగా, పోలీసుల సూచన మేరకు 10 వేలు ఫోన్ పే ద్వారా, 30 వేల నగదు కార్యాలయంలో రిపోర్టర్లకు ఇస్తుండగా మాటు వేసిన పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని, ఇద్దరు రిపోర్టర్ల పై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించారు.

## అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పలు కార్యకర్తలకు ఎమ్మెల్యే పరామర్శ




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** అనేక అనారోగ్య సమస్యలతో భాధపడుతూ పట్టణంలోని వివిధ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జహీరాబాద్ నియోజకవర్గంలోని కార్యకర్తలను గురువారం ఎమ్మెల్యే మాణిక్ రావు పరామర్శించారు. ఈ మేరకు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న వారిలో కొల్లూర్ గ్రామానికి చెందిన ప్రేమలమ్మా,బోరెగావ్ గ్రామానికి చెందిన అంబయ్య,ముంగి గ్రామానికి చెందిన రాజు,మచ్నూర్ గ్రామానికి చెందిన అమీనా బీ,అల్లీపూర్ గ్రామానికి చెందిన మోహన్ లను పరామర్శించిన జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మానిక్ రావు, అనంతరం వారి ఆరోగ్య పరిస్థితుల గురించి డాక్టర్ లను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని కోరారు,బాధిత కుటుంబాలతో మాట్లాడుతూ త్వరలో కోలుకుంటారని అధైర్య పడొద్దు,అండగా ఉంటాం అని మనోధైర్యాన్ని కలిపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం,మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,మాజి కేతకీ ఆలయ చైర్మన్ నర్సింహా గౌడ్,మాజీ సర్పంచ్ లు బస్వరాజ్,సంగమేశ్వర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు

● పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** గురువారం జహీరాబాద్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 9 మంది లబ్ధిదారులకు 12 చెక్కులను గాను 4,30,000 విలువ గల చెక్కులను క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ప్యాక్స్ చైర్మన్ మచ్చేందర్ లు కలిసి అందజేశారు. లబ్ధిదారుల వివరాలు అనేగుంట గ్రామానికి చెందిన కడిమంచి రేణుకకి .60,000, సత్వార్ గ్రామానికి చెందిన ఎర్పుల పద్మావతి గారికి .5,500/-.60,000 .49,500 బుచ్చినెల్లి గ్రామానికి చెందిన బరూర్ జయ్యప్ప కి 25,500 మల్లగారి రూబెన్కి లి6,000,56,000,రాయిపల్లి డి గ్రామానికి చెందిన బేగరి భాగమ్మ కి 42,000,అల్గోల్ గ్రామానికి చెందిన సయ్యేద్ ముబీన్ కి 45,000,చిరాగ్ పల్లి గ్రామానికి చెందిన హఫీజ్ మియాకి 40,500,బుర్దిపాడ్ గ్రామానికి చెందిన ఉరడి కృష్ణకి 17,000,డిడిగి గ్రామానికి చెందిన గవిని రాజుకి 23,000 చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఝరసంఘం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశం,మాజీ కేతకీ ఆలయ చైర్మన్ నర్సింహా గౌడ్,మాజీ ముగడంపల్లి సర్పంచ్ ఫోరమ్ మాజీ అధ్యక్షులు సురేష్,మండల బీసీ సెల్ అధ్యక్షులు అమిథ్ కుమార్,ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాతోడ్,మాజీ సర్పంచ్ లు విజయ్,చిన్న రెడ్డి, జగదీష్, అబ్రహం,వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు సహీద్, పెంట రెడ్డి, చెంద్రకాంత్ రెడ్డి, పర్వేజ్ పటేల్, మాజీ ఎంపీటీసీ శంకర్ నాయకులు ,బస్వారాజ్, కె కిష్టయ్య, ప్రభాకర్, వీర్ శెట్టి, శ్రీనివాస్, రాజు, అభిషేక్ రెడ్డి, రాతోడ్ భీమ్ రావు నాయక్, లక్ష్మయ్య, అశోక్,ఇనాయత్ తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులు వారి కుటుంబసభ్యులు ఎమ్మెల్యే మాణిక్ రావుకి జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణకి,బిఆర్ఎస్ నాయకులకు ధన్యవాదలు తెలియజేశారు.

## సంగారెడ్డిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

● ప్రభుత్వ హాస్పిటల్‌లో పండ్లు బ్రెడ్ పంపిణీ: పాల్గొన్న ఎమ్మెల్యే చింతా




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సంగారెడ్డి నియోజకవర్గఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు జరిగాయి. కేటీఆర్ జన్మదిన సందర్భంగా సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పార్టీ శ్రేణులతో కలసి కేక్ కట్ చేసి కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకొని రాష్ట్రానికి మరిన్ని సేవలు చేయాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం మాజీ సి డి సి చైర్మన్లు కాసాల బుచ్చిరెడ్డి,విజేందర్ రెడ్డి, డా.శ్రీహరి,చింత గోపాల్,పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు,కార్యదర్శి నర్సింలు,మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి,పాండురంగం, మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, విఠల్,ఆంజనేయులు, వీరేశం, గోవర్ధన్ రెడ్డి, రషీద్, మజీద్, శ్రవణ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు,పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## జిన్నారంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

● మాదారం గ్రామంలో నిర్వహించిన బి ఆర్ స్ పార్టీ నాయకులు కార్యకర్తలు ● పాల్గొన్న నాయికోటి రాజేష్, వెంకటేశం గౌడ్.





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** గురువారం బి ఆర్ స్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ మాజీ మంత్రి వర్యులు కేటీఆర్ జన్మదినం సందర్భంగా సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం జిన్నారం మండలం మాదారం గ్రామంలో కేక్ కట్ చేసి మొక్కలు నాటి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిది గా రాష్ట్ర నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, సురేందర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్, శివరాజ్, ఆంజనేయులు, నరేందర్,జనార్దన్,ప్రభాకర్ రెడ్డి,భార్గవ్, సత్యనారాయణ, రవీందర్ సార్,మోహన్,గణేష్,రామకృష్ణ, ఆంజనేయులు, శ్రీకాంత్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,రాజు,సతీష్, ఆంజనేయులు,కదీర్,బిక్షపతి,శ్రీనివాస్, రమేష్,నర్సింగ్ రావు,విష్ణు,మల్లేష్, మహేందర్,రాజు గౌడ్,భవాని సింగ్,శ్రీను, నిఖిల్,గణేష్,బాలేష్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

● పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** భవిష్యత్ తెలంగాణ ఆశాకిరణం పాలక ప్రభుత్వానికి ముచ్చేమటలు పట్టిస్తున్న (కె. టి. ఆర్ )జన్మదినం పురస్కరించుకొని గురువారం జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో శాసనసభ్యులు కొనింటి మానిక్ రావు, బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో కలసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కె. టి. ఆర్ తెలంగాణ భవిష్యత్ ఆశాకిరణం అని,కెసిఆర్ ప్రభుత్వం లో మంత్రి గా తెలంగాణ బ్రాండ్ ని విశ్వావ్యాప్తం చేసిన కె. టి. ఆర్ భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు చేరుకొని ప్రజలకు మరింత సేవ చేసేందుకు ఆ భగవంతుడు వారికి శక్తిని ఇవ్వాలని ప్రార్థిస్తూ వారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,ఝురాసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, పి ఏ సి ఎస్ చైర్మన్ మచ్చేందర్,ఎస్సి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్,మాజీ పట్టణ అధ్యక్షులు మోహిద్దీన్,మాజీ కేతకీ ఆలయ చైర్మన్ నర్సింహా గౌడ్,బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు రాకేష్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్, బి సి సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్, మాజీ కోహీర్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రవి కిరణ్,మాజీ మొగుడంపల్లి మండల ఫోరం అధ్యక్షులు సురేష్,మాజీ సర్పంచ్ లు చిన్న రెడ్డి,అబ్రహం,విజయ్,జగదీష్,నాయకులు పర్వేజ్ పటేల్,సాయిద్, శంకర్, వీర్ శెట్టి,చంద్ర కాంత్ రెడ్డి రాతోడ్ భీమ్ రావు నాయక్, అభిషేక్ రెడ్డి,బి ఆర్ ఎస్వి నాయకులు పర్శరామ్,అశోక్ రెడ్డి, ఫయాజ్,లావణ్ సందీప్, ప్రవీణ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆందోల్‌లో పర్యటించిన మంత్రి దామోదర రాజనర్సింహ




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గ పర్యటనలో చౌటకూర్ , జోగిపేట మండలాలలో పర్యటన గురువారం రోజున ఆకస్మికంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా చౌటుకూరు మండల కేంద్రం లో ఉన్నా హోటల్ లో స్థానిక నాయకులతో కలసి మాట్లాడారు. హోటల్ లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. హోటల్ లో తయారు చేస్తున్న వంటకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆహార పదార్థాలను తయారు చేయుటకు గల పలు నిబంధలను పాటించాలని నిర్వాహకులను కోరారు. అలాగే నూతనంగా నిర్మిస్తున్న స్కూల్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోలీస్ స్టేషన్ నిర్మాణాల కోసం స్థల పరిశీలన చేశారు. అనంతరం,సుల్తాన్ పూర్ కాలేజీ ప్రహరి గోడ నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థుల కు మంత్రి సహకారం తో అందించిన 100 సైకిల్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ సైకిల్ ను స్వయంగా నడిపి ఆనందం వ్యక్తం చేశారు. సుల్తాన్ పూర్ కాలేజీ లో అధునాతన ఆడిటోరియంను,200 ఫీట్ల టవర్ ను, అత్యాధునిక సైన్స్ ల్యాబ్ లను నిర్మిస్తున్నామన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. పర్యటనలో భాగంగా జోగిపేట లో నిర్మిస్తున్న నర్సింగ్ కాలేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేయాలనీ మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో మంత్రి దామోదర్ రాజనర్సింహ వెంట పాండు,మండల రెవిన్యూ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు

● ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండండి

● కోనాపూర్ కన్నా సాయి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారీ వర్షాల కారణంగా సంగారెడ్డి జిల్లాలో, నియోజకవర్గంలోని పలు మండలంలోని వాగులు, వంకలు,చెరువులు పొంగి పొర్లుతూ ప్రవహించే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రహదారులు నీటితో నిండిపోవచ్చని ముందస్తు హెచ్చరిక ఇస్తూ,ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సంగారెడ్డి జిల్లా నేటివ్ ఇండియన్స్ ఫోరమ్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి కన్నా సాయి ప్రజలకు, యువతకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సెల్ఫీల కోసం ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లి ప్రాణాలతో చెలగాటం ఆడకూడదని,ఉధృత ప్రవాహం ఉన్న చోట్లకు చేరరాదని సూచించారు. వాగులు, వంకల వద్దకు చేపల వేటకు జాలర్లు వెళ్లకూడదు. పశువులను కాయడానికి నదులు,వాగులు,చెరువుల దగ్గరకు తీసుకెళ్లకుండా జాగ్రత్త వహించాలని కోరారు. అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లకూడదని,సాధ్యమైనంత వరకు ఇళ్లలోనే ఉండాలని ప్రజలకు సూచించారు. వర్షాల వల్ల ప్రమాదకరంగా మారే ప్రాంతాల్లో ఎలాంటి విపత్తులు జరుగకుండా మండల పోలీసులు మరియు ఇతర శాఖల అధికారులు సమన్వయంతో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ప్రజలందరూ జాగ్రత్తగా ఉండి, అవసరమైతే మాత్రమే బయటకు వెళ్లి,వారి ప్రాణాలు రక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు.


## నూతన డ్రోన్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్



**మహబూబాబాద్ , జులై 24 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** దంతాలపల్లి మండల కేంద్రంలోని రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా సేకరించిన వ్యవసాయ డ్రోన్‌ను ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్ర నాయక్ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – "ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రామీణ రైతులకూ అందించాలనే దిశగా ఎఫ్.పి.ఓలు చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయం. ఈ డ్రోన్ వాడకం ద్వారా పురుగుమందుల చల్లడం, విత్తనాల చల్లింపు వంటి వ్యవసాయ పనులు వేగంగా మరియు ఖర్చు తగ్గిస్తూ పూర్తిచేయవచ్చు," అని తెలిపారు. వివిధ గ్రామాల రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు గ్రామస్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఎఫ్ పి ఓ ప్రతినిధులు ఈ డ్రోన్ ప్రయోజనాలను వివరించారు. దీని ద్వారా రైతుల ఉత్పాదకతను మెరుగుపరచడమే తమ లక్ష్యమని వారు అన్నారు.

## యూరియా జిల్లాకు సరిపడా అందుబాటులో ఉంది

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**హన్మకొండ జులై 24(పిసిడబ్ల్యు న్యూస్):** జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లాలో యూరియా పంపిణీ నల్లబెల్లి మండలం లో అదనంగా పాక్స్ సెంటర్లు గుండ్ల పహాడ్ లో ప్రారంభించిన సెంటరు ఆకస్మికంగా తనిఖీ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు జిల్లా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ యూరియాను ఎకరానికి ఒక బస్తా మాత్రమే వేయాలని, ఎక్కువగా యూరియా వేసినట్లు అయితే యూరియా నత్రజని శాతం తగ్గుతుందని, వ్యవసాయ శాస్త్రవేత్తలు మీరు పండించే పంటలలో మెలుకువలు చెప్పుటకు ప్రతి శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తారని జిల్లా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులకి సరిపడ యూరియా అందుబాటులో ఉందని, ఎవరు ఆధైర్య పడకూడదని యూరి యా ఎక్కువగా నిలువలు ఉండకూడదని, ఇంట్లో నిలువ చేయ దం వలన అనారోగ్య సమస్యలు వస్తాయని అదే కాకుండా యూ రియా నత్రజని శాతం తగ్గి పోతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.



# అప్రమత్తంగా ఉండండి... జిల్లాల్లో పర్యటించండి

**● ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను ఆదేశించిన మంత్రి దామోదర రాజనర్సింహ.**

**● సంగారెడ్డి నుంచి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి ● హైరిస్క్ జోన్లలో ప్రివెంటీవ్ మెజర్స్‌పైన దృష్టి పెట్టాలని ఆదేశం ● వరద ప్రభావిత ప్రాంతాల నుంచి గర్భిణులను తరలించాలని సూచన ● హాస్పిటళ్లలో సానిటేషన్‌పై స్పెషల్ ఫోకస్.. పరిశుభ్రత లోపిస్తే కఠిన చర్యలు ● హాస్పిటల్ క్యాంటీన్లలో తనిఖీలు చేయాలని ఫుడ్ ఇన్‌స్పెక్టర్లకు సూచన ● ఇంట్లోనే ఫ్రెష్‌గా వండుకుని తినాలని ప్రజలకు మంత్రి విజ్ఞప్తి.**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో వర్షాలు, వాతావరణ మార్పులతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. తక్షణమే జిల్లాలకు వెళ్లి,ప్రభుత్వ హాస్పిటళ్లను సందర్శించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.ఈ మేరకు సంగారెడ్డి పర్యటనలో మంత్రి హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు,ఇతర ఉన్నతాధికారులతో గురువారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ప్రివెంటివ్ మెజర్స్‌పైన దృష్టి సారించాలని అధికారులకు మంత్రి సూచించారు.కేసులు ఎక్కువగా నమోదవుతున్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో పంచాయతీరాజ్, మునిసిపల్ డిపార్ట్‌మెంట్లను అలర్ట్ చేయాలని ఆదేశించారు.ఆయా ప్రాంతాల్లో అవేర్‌నెస్ క్యాంపులు,మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ ప్రాంతాల్లో యాంటిలార్వాల్ ఆపరేషన్స్, ఫాగింగ్, ఇండోర్ స్ప్రేయింగ్ విస్తృతంగా చేయాలన్నారు.క్రమం తప్పకుండా మంచి నీటి నమూనాలను పరీక్షించాలన్నారు. సీజనల్ వ్యాధులతో ప్రభుత్వ హాస్పిటళ్లలో ఓపీ, ఐపీ పెరిగే అవకాశం ఉన్నందున,ఓపీ కౌంటర్లను పెంచాలని,అవసరమైతే ఓపీ టైమింగ్స్‌ను పొడిగించుకోవాలని మంత్రి ఆదేశించారు.అన్నిరకాల మెడిసిన్స్, డయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్స్,టెస్టింగ్ కిట్స్ సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.ఇన్‌పేషెంట్లు,అవుట్ పేషెంట్లకు అవసరమైన అన్ని టెస్టులు హాస్పిటల్స్‌లోనే చేయాలన్నారు. టీ-డయాగ్నస్టిక్ సెంటర్లపై పర్యవేక్షణ పెంచాలని,అన్ని రకాల టెస్టులు చేయడంతోపాటు,అదేరోజు పేషెంట్లకు రిపోర్టులు అందజేయాలన్నారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో సానిటేషన్,డైట్ నిర్వాహణ సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు హాస్పిటళ్లలో తనిఖీ చేయాలని మంత్రి ఆదేశించారు. హాస్పిటల్స్‌లో వార్డులు,వాష్‌రూమ్‌లు పరిశుభ్రంగా లేకపోయినా,పేషెంట్లకు అందించే ఆహారంలో నాణ్యత లోపించినా హాస్పిటల్ సూపరింటెండెంట్,ఆర్ఎంవోలు, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటళ్లలో జిల్లా, రాష్ట్రస్థాయి ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు రెగ్యులర్‌గా తనిఖీలు చేయాలన్నారు.ప్రైవేటు హాస్పిటళ్లపై నిఘా పెంచాలని, డెంగీ, ప్లేట్‌లెట్స్ పేరిట ప్రజలను దోచుకునే ప్రయత్నం చేస్తే, కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బిల్లులు అధికంగా వేసే హాస్పిటళ్లపై నిబంధనల ప్రకారం వ్యవహరించి, పేషెంట్లను దోచుకోకుండా చూడాలన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయని, ఈ క్రమంలో రైతులు ఎక్కువ సమయం పొలాల్లోనే గడుపుతారని.. ఈ క్రమంలో పాము, తేలు కాటుకు గురయ్యే ప్రమాదం ఉంటుందని మంత్రి హెచ్చరించారు. ప్రైమరీ హెల్త్ సెంటర్ నుంచి టీచింగ్ హాస్పిటల్ వరకూ అన్ని హాస్పిటళ్లలో పాము, తేలు కాటు పేషెంట్లకు ట్రీట్‌మెంట్ అందించేందుకు అవసరమైన మెడిసిన్, ఇంజెక్షన్లు అందుబాటులోకి ఉంచుకోవాలన్నారు.అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు, గర్భిణులకు తక్షణమే వైద్య సేవలు అందించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో నివసిస్తూ.. ఎస్టిమేటెడ్ డెలివరీ డేట్ దగ్గరలో ఉన్న గర్భిణులను హాస్పిటల్స్‌లోని బర్త్ వెయిటింగ్ రూమ్స్‌కు తరలించి సేవలందించాలని మంత్రి సూచించారు. అంబులెన్స్‌లు, 102 వాహనాలు అన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, ఎక్కడ ఎమర్జెన్సీ ఉన్నా తక్షణమే వెళ్లి పేషెంట్‌ను తరలించేలా డ్రైవర్లు, ఈఎంటీలను 24 గంటలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. భారీ వర్షాలు, గాలుల వల్ల విద్యుత్ అంతరాయం తలెత్తే ప్రమాదం ఉన్నందున, హాస్పిటళ్లలోని జనరేటర్లను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

**ఇంట్లోనే ఫ్రెష్‌గా వండుకుని తినండి.. ప్రజలకు మంత్రి విజ్ఞప్తి**



మారిన వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో దగ్గు, జలుబు, జ్వరం, డెంగీ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఇంట్లోనే తాజాగా వండిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో హోటల్స్‌లో ఆహారం తినాల్సి వస్తే, శుభ్రత పాటించే హోటల్స్‌నే ఎంచుకోవాలని సూచించారు. మంత్రి ఆదేశాలతో హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ ఫణీంద్రరెడ్డి, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్‌రెడ్డి, ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్‌కుమార్, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవింద్ర నాయక్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరేంద్ర కుమార్, వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్, ఆయుష్ డైరెక్టర్ శ్రీకాంత్ బాబు తదితరులు జిల్లాల్లో పర్యటించనున్నారు.

# కురవి ఓం ఫంక్షన్ హాల్‌లో నూతన రేషన్ కార్డులు పంపిణీ

**● సన్న బియ్యం ఇవ్వడం దేశ చరిత్రలో ఓ గొప్ప మైలురాయి ● అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందించడమే ప్రభుత్వ లక్ష్యం ● పేదలకు ఆహార భద్రతతో పాటు అనేక సంక్షేమ పథకాలు అందుతాయి ● ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్**

**కురవి జూలై 24(పి.సి.డబ్ల్యూ న్యూస్):**కొత్త రేషన్ కార్డులతో పేదల జీవితాల్లో నూతన ఆశలు నింపిన ప్రజాప్రభుత్వం ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆహార భద్రతకు కట్టుబడి, అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందించడమే లక్ష్యంగా ముందడుగు వేసింది. ఈ దిశగా డోర్నకల్ నియోజకవర్గంలోని కురవి మండలంలో, ఓం ఫంక్షన్ హాల్‌లో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా









ఆయన మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పేదల పట్ల తీవ్రంగా అన్యాయం చేశాయి. పదేళ్లపాటు రాష్ట్రంలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా జారీ చేయని దారుణ చరిత్ర వారిది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల మొరలు ఆలకిస్తూ వారిని న్యాయహక్కుల మార్గంలో ముందుకు నడిపిస్తోంది," అని పేర్కొన్నారు.రేషన్ కార్డులు ద్వారా పేదలకు ఆహార భద్రతతో పాటు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ఒక్కో కుటుంబ సభ్యుడికి నెలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం దేశ చరిత్రలో ఓ గొప్ప మైలురాయిగా నిలుస్తోంది," అని వివరించారు.డాక్టర్ రామచంద్రనాయక్ కార్యకర్తలకు సూచిస్తూ,"కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో మనం మరింత చురుగ్గా ఉండాలి. ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టే బాధ్యత ప్రతి కార్యకర్తదే. ఈ కరపత్రాల ద్వారా గడపగడపకూ ప్రభుత్వ విజ్ఞతను తెలియజేయండి," అని పిలుపునిచ్చారు.ప్రజాప్రతినిధులు, అధికారులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు. లబ్ధిదారులు తమకు రేషన్ కార్డు అందించిన ఎమ్మెల్యేకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎరువుల షాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్



**మహబూబాబాద్,జులై24 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి)** :తెలంగాణ ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ – మరిపెడ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువుల దుకాణాన్ని చిన్నగూడూరు మండలం జయ్యారం గ్రామంలో డోర్నకల్ శాసనసభ్యులుప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ చంద్రనాయక్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు అవసరమైన ఎరువులు సరైన సమయంలో, న్యాయమైన ధరల వద్ద అందుబాటులో ఉండేలా ప్రభుత్వ కార్యక్రమాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు. వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా వ్యవసాయ శాఖ చేపడుతున్న ఈ విధమైన చర్యలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కీలకం అని అన్నారు. సహకార సంఘాల ప్రతినిధు లు, రైతులు,ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కేటీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకొస్తుంది





**● మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు**

**● బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు, రక్తధానం శిభిరం**

**ఖమ్మం, జూలై 24 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** తెలంగాణ ఐకాన్, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకొస్తుందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు లు అన్నారు. ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ నందు ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ నాయకత్వంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ ఐకాన్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి యువనేత కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా ముఖ్యఅతిథులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఆర్.జె.సి కృష్ణ, కూరాకుల నాగభూషణం, ఉప్పల వెంకటరమణ, బొమ్మెర రామ్మూర్తి, బి రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం పార్టీ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్పొరేటర్లు, తెలంగాణ ఉద్యమకారులు, కార్యకర్తలతో కలిసి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఈ రక్తదాన శిభిరంలో 60మందికి పైగా రక్తధానం చేశారు. కేక్ కటింగ్, రక్తదానం అనంతరం లాంగ్ లీవ్ కేటీఆర్ అంటూ.. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ.. తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ.. కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా, అదేవిదంగా ఖమ్మం జిల్లాలో సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమైన విషయమన్నారు. కేటీఆర్ అధికారంలో ఉన్నా, లేకున్నా తన పుట్టినరోజు సందర్భంగా "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమం ద్వారా సామాజిక సేవలో భాగంగా విద్యార్థులకు లాప్టాప్ లు, ఫీజులు, ప్రభుత్వ ఆసుపత్రులకు అంబులెన్సులు, వికలాంగులకు వాహనాలు అందిస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రగతిలో భాగంగా కేటీఆర్ కృషి వల్ల రాష్ట్రంలో ఐటీ రంగాన్ని విస్తృతంగా ఏర్పాటు చేయడంతోనే లక్షలాదిగా ప్రైవేటు ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకు కల్పించబడ్డాయన్నారు. సామాజిక సేవలో నిత్యం ముందుండే కేటీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలంటూ.. కేటీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ రాబోయే స్థానిక ఎన్నికల్లో అఖండ విజయం సాధిస్తుందని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారం చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఆంధ్ర సొసైటీ బ్యాంక్ చైర్మన్ బి రెడ్డి నాగచంద్ర రెడ్డి, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, బిచ్చాల తిరుమలరావు, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, రఘునాథపాలెం మండలం అధ్యక్షుడు వీరు నాయక్, తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న, పిన్ని కోటేశ్వరరావు, కార్పొరేటర్లు శీలంశెట్టి వీరభద్రం, దండా జ్యోతి రెడ్డి, కూరాకుల వలరాజు, శ్రీవిద్య, బత్తుల మురళి, మాజీ ముదిగొండ మండల జడ్పీటీసీ సామినేని హరిప్రసాద్, మహిళా నాయకురాలు భారతి, కొల్లు పద్మ, నాయకులు ముత్యాల వెంకటప్పారావు, బంక మల్లన్న, శంకర్, బిక్షం, ఇంటూరి శేఖర్, మెంటం రామారావు, మీగడ శ్రీనివాస్ యాదవ్, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, బలుసు మురళీకృష్ణ, మహమ్మద్ రసూల్, సద్దాం షేక్, మద్దెల విజయ్, మాటేటి కిరణ్, చీకటి రాంబాబు, షారుక్, ఆసిఫ్, అఫ్సర్, బురాన్, ఆరెంపుల వీరభద్రం, ఉస్మాన్, మన్సూర్, నెమలికొండ వంశీ, నెమలి కిషోర్, నారమళ్ళ వెంకన్న, ఎల్వీ రత్నం, షకీన, శైలజా, మాధవి పాల్గొన్నారు.



## చిట్యాల మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



**చిట్యాల, జులై 24(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ మరియు మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు వారు మాట్లాడుతూ కేటీఆర్ నిరంతరం పేద ప్రజల తరఫున పోరాటం చేసే రామన్నకు ఆ దేవుడు ఆశీస్సులు ఉండాలని అన్నారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళ నాయకురాలు కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు



# మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక చేయూత: ప్రణవ్..

**● హుజురాబాద్ బస్ స్టాండ్ సందర్శన,సమస్యలు పరిష్కరిస్తాం ● ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తాం ● బండి ట్రాప్‌లో ఈటల,ఈటెల ట్రాప్ లో బండి కాదు,బీజేపీ ట్రాప్ లో కౌశిక్ రెడ్డి పడుతున్నాడు ● స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం.**



**హుజురాబాద్ జూలై 24(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసి మహిళలకు ఆర్థికంగా చేయూతనిస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున హుజురాబాద్ పట్టణంలోని బస్ స్టాండ్ ను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా బస్ స్టాండ్ లో ఉన్న పలు సమస్యలు ప్రణవ్ దృష్టికి తీసుకురాగా వాటిని సంబంధిత మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి,పరిష్కరిస్తానని తెలిపారు.అనంతరం ప్రణవ్ మీడియాతో మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం పెట్టిన తర్వాత ఇప్పటివరకు 200 కోట్ల మంది మహిళలకు ఉచిత టికెట్‌లను ఇచ్చామని,6,800 కోట్ల ప్రయాణ చార్జీలను మహిళలు ఆదా చేసుకున్నారని,ఇదొక చరిత్ర అని అన్నారు.హుజురాబాద్ డిపో పరిధిలో దాదాపు 1,34,02,821మందికి సుమారు 53 కోట్లు ప్రయాణ ఛార్జీలను మహిళలు ఆదా చేసుకున్నారని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల్లో చేసి చూపెట్టింది అన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చిందని,విమర్శించనవారే కితాబు ఇస్తున్నారని అన్నారు.మహిళలను ఆర్థికంగా చేయూత ఇవ్వాలనే ఉద్దేశ్యంతో మహిళా సంఘాలకు బస్ నడుపుకునే సౌకర్యాన్ని ప్రభుత్వం నుండి కల్పించామని అన్నారు. విజయవంతంగా పథకాన్ని నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృత్ఞతలు తెలిపారు.**దళిత బంధు ఆపిందే కౌశిక్ రెడ్డి..**దళిత బంధు విషయంలో కౌశిక్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నాడని,ఉప ఎన్నికల సమయంలో ప్రారంభమైన దళిత బంధు పథకం హుజురాబాద్ నియోజకవర్గంలో అందరికి ఇవ్వకుండా కౌశిక్ రెడ్డి కుట్రలు చేశారని అన్నారు.ప్రభుత్వ విప్‌గా,ఎమ్మెల్సీ గా ఉండి ఆనాడు దళిత బంధు ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలని అన్నారు.కేవలం ఓట్ల రాజకీయం కోసం వారిని వాడుకున్నారే తప్ప వారి అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోపే దళిత సంఘాల నాయకులకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వ పెద్దలకు ఈ సమస్యపై పలు దఫాలు చర్చించగా గత జనవరిలో ఫ్రీజింగ్ ఎత్తివేశామని,ప్రభుత్వంలో ఉండి చేయలేక ఇప్పుడు మా ప్రభుత్వం చేస్తుంటే కౌశిక్ రెడ్డి ఓర్వలేకపోతున్నాడని,దళితులు ఎవరు అధైర్యపడిద్దని,ఆలస్యమైన అర్హులైన ప్రతి లబ్ధిదారునికి దళిత బంధు నిధులు అందజేస్తామని,దళారులను నమ్మి మోసపోవద్దని అని అన్నారు.**ఇండ్లు ఇస్తాం,ప్రభుత్వ పథకాలను అందరికీ అందజేసేలా కృషి చేస్తా.**ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దని,ప్రభుత్వం మంచి పనులు చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి మింగుడు పడడం లేదని,అధికారంలో ఉన్నప్పుడు ఒక్క ఇళ్ళు అయినా హుజురాబాద్ పేద ప్రజలకు ఇచ్చాడా అని ప్రశ్నించారు? కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా పంచలేదని,ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో 3500 ఇళ్లను మొదటి విడతగా అందజేశామని,బేస్మెంట్ వరకు పూర్తైన ఇళ్లకు డబ్బులు కూడా పడ్డాయని,మొదటి కౌశిక్ రెడ్డి కళ్ళు పెద్దగా చేసి చూస్తే ప్రభుత్వం చేసే సంక్షేమ పథకాలు కనిపిస్తాయని అన్నారు.కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను త్వరలో మరమ్మతులు చేసి లబ్ధిదారులకు అందిస్తామనిన అన్నారు. సన్నబియ్యం,రేషన్ కార్డులు,ఆరోగ్య శ్రీ,రైతు భరోసా, రుణమాఫీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి పథకాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయని అన్నారు.**బీజేపీ ట్రాప్‌లో కౌశిక్ రెడ్డి,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం.**బీజేపీ నాయకులు బండి సంజయ్,ఈటల రాజేందర్ మధ్య జరుగుతున్న అంతర్గత పార్టీ విషయాల్లో కౌశిక్ రెడ్డి దూరడం చూస్తే బీజేపీ ట్రాప్ లో కౌశిక్ రెడ్డి పడుతున్నాడని అందుకే బండి సంజయ్ కు మద్దతుగా మాట్లాడుతు న్నాడని ప్రణవ్ ఆరోపించారు.బీజేపీ,బీఆర్ఎస్ దొందూ దొందే అని ఎలక్షన్ నుండి చెప్తున్న అని ఇప్పుడు కౌశిక్ రెడ్డి మాట్లాడడం చూస్తుంటే నిజమని తెలుస్తుందని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 5 మండలాల్లో,2 పట్టణాల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని అన్నారు.హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందనీ ధీమా వ్యక్తం చేశారు.

# ఘనంగా కేటీఆర్ 49వ జన్మదిన వేడుకలు





**హుజూరాబాద్, జూలై 24(పిసిడబ్ల్యూ న్యూస్):** సంస్థ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 49వ జన్మదిన వేడుకలను హుజూరాబాద్ పట్టణంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు కొలిపక శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఈ వేడుకల్లో భాగంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, కేటీఆర్ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గందే రాధిక శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య, మాజీ కౌన్సిలర్లు అపరాజ ముత్యం రాజు, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్క రమేష్, రమాదేవి రోశెందర్, గనిశెట్టి ఉమామహేశ్వర్, నరేష్, కృష్ణ, ఇమ్రాన్‌తో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా వొడితల రాజేశ్వరరావు 14వ వర్ధంతి వేడుకలు

**తాత ఆశయాలను కొనసాగిస్తా: వొడితల ప్రణవ్**

**హుజురాబాద్ జూలై 24(పిసిడబ్ల్యూ న్యూస్):**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, దివంగత ఎంపీ వొడితల రాజేశ్వరరావు 14వ వర్ధంతిని హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్డు వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వొడితేల రాజేశ్వరరావు సేవలను పలువురు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మనవడు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వొడితల ప్రణవ్ మాట్లాడుతూ, రాజేశ్వరరావు రాజ్యసభ సభ్యునిగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకునిగా దేశానికి, ప్రజలకు ఎనలేని సేవలు అందించిన మహొాన్నత వ్యక్తి అని కొనియాడారు. వారి బాటలో నడుస్తూ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని ప్రణవ్ తెలిపారు.పేద కుటుంబాలకు చెందిన పిల్లలు విద్యకు దూరం కావొద్దని రాజేశ్వరరావు ఆశయంగా పెట్టుకున్నారని ప్రణవ్ గుర్తు చేశారు. నాటి ప్రధానమంత్రి పీవీ నరసింహారావుకు చేదోడు వాదోడుగా ఉండి, ఆపద సమయంలో దేశ రాజకీయాల్లో తనవంతు సహాయం అందించి రాజకీయ చతురత ప్రదర్శించారని ప్రణవ్ పేర్కొన్నారు. తన తాత ఆశయాలను కొనసాగిస్తూ విద్య, వైద్య రంగాల్లో పేద ప్రజలకు మరింత సేవ చేస్తానని ప్రణవ్ హామీ ఇచ్చారు.అనంతరం పార్టీ కార్యాలయంలో వొడితల రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రణవ్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి భోజనం చేశారు.హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు, రాజేశ్వరరావు అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా టిజిఎంఈయు వజ్రోత్సవాలు





**హుజురాబాద్ జూలై 24: (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ వజ్రోత్సవాలను ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్వాతి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ నారాయణ రెడ్డి హాజరై మాట్లాడుతూ... తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మెడికల్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని ఆయన తెలిపారు. మెడికల్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం టీజీ ఎం ఈ యు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్లు గా జోష్ణ ప్రియదర్శిని, పద్మ, కార్యదర్శులుగా శోభ, జమునరాణి, సహాయ కార్యదర్శులుగా స్రవంతి, రోజా రాణి, కోశాధికారిగా కనక లక్ష్మి, కార్యవర్గ సభ్యులుగా స్వప్న, సుభాషిని, స్వరూప, రాజేశ్వరి, భాగ్యలక్ష్మి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యా ఇంగ్లీష్ మీడియంను అన్ని పాఠశాలలో ప్రవేశపెట్టాలి

**● ప్రభుత్వ పాఠశాలలో మత విద్వేశాలు రెచ్చగొట్టే మనువాధుల చోరబాటును అరికట్టాలి ● గురుకులాల్లో విద్యార్థుల ఆత్మహత్యలను నివారించాలి ● డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులు రౌతు రమేష్, చుంచు రాజేందర్ డిమాండ్**

**హనుమకొండ జులై 24(పిసిడబ్ల్యు న్యూస్):** తెలంగాణ రాష్ట్రం లో పూర్వ ప్రాథమిక విధ్యా ఇంగ్లీష్ మిడియంను అన్ని పాఠశాలలో ప్రవేశపెట్టాలని, ప్రభుత్వ పాఠశాలలో మత విధ్వేశాలు రెచ్చగొట్టే మనువాధుల చోరబాటును అరికట్టాలని, రాష్ట్ర వ్యాప్తంగా బెస్ట్ ఆవలెబబుల్ స్కూళ్ళలో చదువుతున్న విద్యార్థుల పెండింగ్ బకాయిలను చెల్లించాలని, కేవలం ఒక హనుమకొండ జిల్లాలోనే మూడు కొట్ల మూప్పై నాలుగు లక్షల ఎనబై వెయిల రూపాయాలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థుల ఆత్మహత్యలను నివారించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులు రౌతు రమేష్ కుమార్, చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం



హనుమకొండ లోని కాకతీయ యూనివర్శిటీ లో డి బి ఎఫ్ ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళికి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రౌతు రమేష్, చుంచు రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి పూజలు నిర్వహిస్తూ మతవిద్వేశాలు మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నరు.ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ ఉపాద్యాయులైన కోటగిరి మల్లి కార్జున్, తుక్కగూడ రాములు, బూరుగుపల్లి నరెందర్ నాయక్ పై దాడులు జరిగినందున ఆర్టికల్ 28 ప్రకారం విద్యా సంస్థలలో మత పరమైన బోదనను నిషేదించాలని కోరారు. స్కూల్ అనేది ఒక లౌకిక వాధ సెంటర్, ప్రజాస్వామ్య కేంద్రంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదన్నారు. విధ్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపోందించి మత సామరస్యాన్ని స్వస్తి పలికే విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టళ్ళలో చదువుతున్న విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారుప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు లేరనే సాకుతో రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను మూసి వేయాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో దళిత వాడలలో కొనసాగుతున్న పాఠశాలలను ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి పరచాలని, పాఠశాలలో చదువుకునే దూర ప్రాంత విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, జిల్లా అధ్యక్షుడు కొమ్ముల కరుణాకర్, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ పాల్గొన్నారు.

# విడుదలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**చిట్యాల జులై 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా హౌసింగ్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరీ పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని, లబ్ధిదారులకు మంజూరీ పత్రాలను అందజేశారు. చిట్యాల మండలం రామచంద్రాపురం, జూకల్, జడల్ పేట, శాంతినగర్ గ్రామాల లబ్ధిదారులు ఉన్నారు. అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లను ఇస్తామన్నారు. ఎమ్మెల్యే వెంట జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మీ, జిల్లా హౌసింగ్ పీడీ లోకీలాల్, పలువురు ప్రజాప్రతినిధులు, ఆయా మండలాల అధికారులు, చిట్యాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి. , కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి..

**● ఇందిరమ్మ ఇండ్లలో కూడా కేంద్ర ప్రభుత్వ నిధుల వాటా ఉంది ● రాబోయే స్థానిక ఎన్నికలకు బిజెపి శ్రేణులు సిద్ధం కావాలి ● మండల కార్యశాలలో ఎన్నికల ప్రభారి గుజ్జ శ్రీనివాస్...**

**కరీంనగర్ జిల్లా జూలై 24(పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర ప్రభుత్వ నిధుల తోటే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్లలో కేంద్ర ప్రభుత్వ నిధుల వాటా కూడా ఉందని బిజేపి మండల ఎన్నికల ప్రభారి గుజ్జ శ్రీనివాస్ అన్నారు. స్థానిక విఎస్ఆర్ గార్డెన్లో బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన బిజెపి స్థానిక ఎన్నికల మండల కార్యశాలలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వైకుంఠదామాలు, సెగ్రేషన్ షెడ్లు, నర్సరీల నిర్వహణ, గ్రామ పంచాయతీల నిర్వహణతో పాటు ఇటివల గ్రామాలలో వేసిన సిసి రోడ్లు సైతం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే నిర్మించారని, ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు కూడా ప్రధానమంత్రి ఆవాస్



యోజన కింద మంజూరి అయిన నిధులు మాత్రమే లబ్ధిదారులకు చెల్లిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్రంలో అధికారదర్పంతో విర్రవిగుతున్నారు తప్ప గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేసింది శూన్యంమని ఎద్దేవా చేశారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఎమ్మెల్యే మాట వారి నాయకులే పట్టించుకోవడంలేదని, ఎమ్మెల్యే ఒకటి చెప్తే ఇక్కడి నాయకులు మరొకటి చేస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేందు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాబోయే స్థానిక ఎన్నికలకు బిజెపి నాయకులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు జంగ జైపాల్ నాయకులు దొంగల రాముడు దాసారపు నరేందర్, మందాడి జగ్గారెడ్డి, కొయ్యడ అశోక్, వివిధ మండల మోర్చా అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మృతి చెందిన కుటుంబాలకు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పరామర్శ





**హుజురాబాద్, జూలై 24(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ గురు వారం హుజురాబాద్‌లో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. సింగపూర్ గ్రామంలో జయన్న ఫౌండేషన్ అధ్యక్షురాలు శ్రీమతి గుడిపాటి సరిత జయపాల్ రెడ్డితో కలిసి, ఇటీవల మరణించిన అమ్ముల ఐలయ్య, ఈరెల్లి రాజకుమార్ కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజే శారు. అనంతరం కందుగుల గ్రామంలోని అంబేద్కర్ నగర్‌లో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఇమ్మడి దయాకర్‌తో కలిసి, ఇటీవల మరణించిన ఇమ్మడి సందీప్ కుటుంబాన్ని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఇమ్మడి దయాకర్‌తో పాటు గ్రామ శాఖ అధ్యక్షుడు ఇమ్మడి రాజయ్య, ఉపాధ్యక్షులు ఇమ్మడి కుమారస్వామి, రొంటాల కుమారస్వామి, ఇమ్మడి రాజశేఖర్, రొంటాల లింగయ్య, ఇమ్మడి ప్రశాంత్ పాల్గొన్నారు. అలాగే మహిళా అధ్యక్షురాలు అంబాల కోమల, ఉపాధ్యక్షులు ఇమ్మడి నిరంజని, ఇమ్మడి స్వరూప, బత్తుల సమ్మక్క, బొక్క రజిత, ఇప్పలపల్లి నిర్మల తో పాటు పలువురు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాస్యం టీం ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



**హనుమకొండ జులై 24(పిసిడబ్ల్యు న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ పిలుపు మేరకు టీమ్ డి ఆధ్వర్యంలో గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో దుగ్గింపుడి రంజిత్ రెడ్డి సహకారంతో పేద విద్యార్థుల సంవత్సర స్కూల్ ఫీజులు చెల్లించి చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. టీం డి సభ్యులు ఆర్కే నరేందర్ మాట్లాడుతూ మాజీ మంత్రి కేటీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలని కోరుకుంటూ రానున్న రోజుల్లో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వం అని కేటీఆర్ సేవలు తెలంగాణ ప్రజలకు ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకుంటారని, రానున్న రోజుల్లో ప్రజలకు ముందుండి తమ సమస్యలను నెరవేర్చుతారని ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు, టీం డి సభ్యులు ఆర్కే.నరేంద్ర, అభిలాష్, సృజన్, రాకేష్ యాదవ్, కృష్ణ, రంజిత్, రూపేష్,సాయిలు పాల్గొన్నారు.

## యంజెఎఫ్ పోస్టర్‌ను ఆవిష్కరించిన పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ



**హన్మకొండ జులై 24(పిసిడబ్ల్యు న్యూస్)**ఆగస్టు 12వ తేదీన హైదరాబాదు లోని రవీంద్ర భారతి లో జరిగే తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర సమావేశ కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి పెంద్యాల సుమన్, మాదిగ జర్నలిస్టుల ఫోరం హన్మకొండ జిల్లా అధ్యక్షులు సందెల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెపాక భాస్కర్, నడికూడ మండల అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు చుక్క సతీష్, జిల్లా నాయకులు పెంద్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# కార్మికుడి కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే జిఎంఆర్

- అగర్వాల్ పరిశ్రమలో ప్రమాదవశాత్తు కార్మికుని మృతి
- కార్మికుడికి 55 లక్షల రూపాయల నష్టపరిహారం అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్
- యాజమాన్యంతో చర్చించి మెరుగైన నష్టపరిహారం
- ప్రతి పరిశ్రమ భద్రత ప్రమాణాలు పాటించాలి





సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 24 **(పిసిడబ్ల్యూ న్యూస్):** కార్మిక రంగం నుండి రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్ కార్మిక రంగానికి అండగా నిలుస్తూ వారి కష్టనష్టాల్లో ముందుంటున్నారు. తాజాగా బీహార్ రాష్ట్రానికి చెందిన సురేష్ సింగ్ యాదవ్ (34) పటాన్చెరు డివిజన్ పరిధిలోని అగర్వాల్ రబ్బర్స్ పరిశ్రమలో గత 12 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం పరిశ్రమలో ప్రమాదవశాత్తు మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ యాజమాన్యాన్ని సంప్రదించగా. నామమాత్రపు నష్టపరిహారం చెల్లిస్తామని సమాధానం ఇచ్చారు. ఈ విషయాన్ని స్థానిక కార్మిక నాయకులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ కంపెనీ ఎండి అమిత్ అగర్వాల్ తో చర్చించారు. మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి 55 లక్షల రూపాయలతో పాటు అంత్యక్రియల ఖర్చు నిమిత్తం లక్ష రూపాయలు అందించేలా యాజమాన్యాన్ని ఒప్పించారు.అనంతరం బంధువుల సమక్షంలో పరిశ్రమ ప్రతినిధులతో అంగీకార పత్రాన్ని అందించారు. రెండు రోజుల్లో నష్టపరిహారానికి సంబంధించిన పూర్తి డబ్బులు అందిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.సేఫ్టీ నిబంధనలు పాటించకుండా పరిశ్రమల యాజమాన్యాలు కార్మికుల జీవితాలను ప్రమాదాల్లోకి నెట్టి వేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని పరిశ్రమలలో పనిచేస్తున్న క్యాజువల్, కాంట్రాక్ట్ కార్మికులకు పని ప్రదేశాల వద్ద పూర్తి స్థాయి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లనున్నట్లు తెలిపారు.ఇదిలా ఉండగా మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు కుమారుడు ఉన్నారు.ఈ సమావేశంలో కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్,ఉత్తర భారతీయ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమాజాన్ని చైతన్య పరిచేది జర్నలిస్ట్‌లే

- జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు వారదులు
- తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి పెండ్యాల సుమన్



**హన్మకొండ జులై 24(పిసిడబ్ల్యు న్యూస్):** దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల రక్షణకు కేంద్ర ప్రభుత్వం జాతీయ జర్నలిస్టుల భద్రత చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం (టిఎంజేఎఫ్) రాష్ట్ర అధికార ప్రతినిధి పెండెల సుమన్ అన్నారు గురువారం హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు సమీపంలో తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం (టీఎంజేఎఫ్) రాష్ట్ర 2వ మహా సభల గోడ పత్రికను మాదిగ జర్నలిస్టులతో కలిసి ఆవిష్కరించారు ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ సమాజం నలుమూలల ఏ సంఘటన జరిగిన ప్రజలకు వివిధ ప్రసార మాద్యమాల ద్వారా సమాజానికి చేరవేస్తూ ప్రజల్ని చైతన్య పరుచడంలో అత్యంత కీలక పాత్ర వహించేది జర్నలిస్టులే అని పేర్కొన్నారు చారిత్రాత్మక క్రమంలో మొదటి జర్నలిస్టు మాదిగనే నని సగర్వంగా ప్రకటించారు, రాష్ట్రంలో జాతీయ స్థాయిలో నూతన మీడియా పాలసీని ప్రభుత్వం ప్రకటించి జర్నలిస్టులను ఆదుకోవలసిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు సందెల రాజు, కోడెపాక భాస్కర్, జిల్లా నాయకులు, పెండ్యాల శ్రీనివాస్, చుక్క సతిష్, దామెర ప్రవీణ్, హన్మకొండ విజయ్ కుమార్ బొచ్చు సీను దినేష్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామడుగులో కేటీఆర్ జన్మదిన వేడుకలు

**గంగాధర,జూలై 24(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండలంలోఈ రోజు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, గౌరవనీయులు కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) జన్మదినం సందర్భంగా వెలిచాల గ్రామంలోని ప్రశాంత్ భవన్ లో పిల్లలకు నిత్యవసర సరుకులు, బియ్యం,మరియు పండ్ల పంపిణీ చేయడం జరిగింది,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు ,బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి,మాజి ఎంపీపీలు మార్కొండ కిష్టారెడ్డి, తౌటు మురళి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మామిడి తిరుపతి, గంట్ల వెంకటరెడ్డి, పూడూరు మల్లేశం, మాజీ మండల అధ్యక్షులు జూపాక కరుణాకర్, మాజి జిల్లా రైతుబంధు సభ్యులు వీర్ల సంజీవరావు,నాయకులు నాగి శేఖర్,మాజి సర్పంచులు చాడచంద్రశేఖర్ రెడ్డి, పంజాల జగన్మోహన్ గౌడ్, వీర్ల రవీందర్రావు, సైండ్ల కరుణాకర్, గుండి ప్రవీణ్, జవ్వాది శేఖర్, ఊగంటి చంద్ర రెడ్డి, చిలుముల ప్రభాకర్, జూపాక మునిందర్, నాయకులు ఎల్లా జగన్ మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్లు శనిగారపు అనిల్, బత్తిని తిరుపతి గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు పెగడ శ్రీనివాస్, గునుకొండ తిరుపతి, దొడ్డ లచ్చిరెడ్డి, యూత్ అధ్యక్షులు ఆరపెల్లి ప్రశాంత్, SC సెల్ అధ్యక్షులు శనిగరపు అర్జున్, మినుకుల తిరుపతి, బీరెల్లి అనిల్ రావు,పురాణం రమేష్, కాడే అజయ్, యాచమునేని,నరేష్ విద్యాసాగర్, కట్ల అనిల్, దైవల నారాయణ, పోశెట్టి, తదితర నాయకులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్ బిల్లుకు మద్దతు కోసం ఢిల్లీలో ప్రయత్నాలు

- తెలంగాణ పార్లమెంటరీ బృందంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



**హన్మకొండ జులై 24(పిసిడబ్ల్యు న్యూస్):** బీసీ రిజర్వేషన్ బిల్లుకు దేశ వ్యాప్తంగా మద్దతును సమీకరించేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఢిల్లీలో విస్తృత స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో, ఇండియా కూటమి మిత్రపక్షాల ఎంపీల మద్దతును పొందేందుకు ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌కు ముందు, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ని, పార్లమెంటరీ పక్ష నేత రాహుల్ గాంధీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలతో కలిసి తెలంగాణ ఎంపీల బృందంతో కలసి వరంగల్ పార్లమెంట్ నసభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాద పూర్వకంగా కలిశారు. బీసీ సమాజానికి న్యాయం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ బిల్లుపై పార్లమెంటులో సహకారం అందించాలని వారు కేంద్ర నేతలకు విజ్ఞప్తి చేశారు.

# సమాజంలోని సామాజిక రుగ్మతల్ని తొలగించడానికి ఎన్నో నాటికలను రచనలను రచించిన డా.. పెద్ది వెంకటయ్య గౌడ్

- తెలంగాణా రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి



**హన్మకొండ జులై 24(పిసిడబ్ల్యు న్యూస్):** కాజిపేట మండలం మడికొండకు చెందిన కాకతీయ యూనివర్సిటీ, ఆర్ట్స్, సైన్సు కళాశాల అసిస్టెంట్ ప్రొఫేసర్, తెలంగాణా రాష్ట్ర స్థాయి పురస్కారం అందుకున్న డాక్టర్ పెద్ది వెంకటయ్య గౌడ్. తాను రచించిన విశ్వవీణ కవిత సంపుటిని గురువారం తెలంగాణా రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డిని కలిసి అందచేసారు. ఈ సందర్బంగా డాక్టర్ పెద్ది వెంకటయ్య గౌడ్ ని జంగా రాఘవ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ పెద్ది వెంకటయ్య ప్రసిద్ధ కవిగా తెలుగు సాహిత్య లోకంలో తనదైన ముద్ర వేసుకున్నారని, స్పందన కళానికేతన్ సంస్థను స్థాపించి సాహిత్య కార్యక్రమాల్ని సమాజంలోని సామాజిక రుగ్మతల్ని తొలగించడానికి ఎన్నో నాటికలని రచించిన పెద్ది వెంకటయ్య గౌడ్ ను సన్మానించడం ఆనందంగా ఉందని ఇలాంటి రచనలు మరెన్నో రచించాలని కోరుతూ వారికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తోట్ల రాజు యాదవ్, యాదవ రెడ్డి, రాజు, బాబు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదిన వేడుకలు



**గంగాధర, జూలై 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం బోయినపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్బంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం చేపట్టి ఎంతో మంది పేదలకు, విద్యార్థులకు, సహాయం చేయగా, ఈ సారి వినూత్నంగా కేసీఆర్ కిట్టు రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా పంపిణి చేయగాబోయినిపల్లి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త గంగిపెల్లి రాజశేఖర్-కవిత దంపతులకు గత నెలల క్రితం జన్మించగా,కేటీఆర్ గారి మీద అభిమానం తోవారి కుమారునికి కేటీఆర్ అని నామకరణం చేసారు.వారికీ కేటీఆర్ జన్మదినం సందర్బంగా వారికీ చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలసి కేసీఆర్ కిట్టు అందజేశారు.కేటీఆర్ కే కేసీఆర్ కిట్టు వచ్చిందని ఈ సందర్బంగా అ దంపతులు ఆనందం వ్యక్తం చేసారు.

# పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు కారకులవ్వాలి






**హన్మకొండ జులై 24(పిసిడబ్ల్యు న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65 వ డివిజన్ లోని దేవన్నపేట గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. రమాదేవి అధ్యక్షతన గురువారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డి. రమాదేవి మాట్లాడుతూ పిల్లలను ప్రతి రోజు పాఠశాలకు తప్పనిసరిగా పంపించాలని అన్నారు. తల్లిదండ్రుల సమావేశం నిర్వహించినప్పుడు తప్పకుండా హాజరై తమ సలహాలు, సూచనలు ఇవ్వాలని పిల్లల భవిష్యత్తు ప్రభుత్వ పాఠశాలలోనే ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వందేమాతరం వ్యవస్థాపక అధ్యక్షులు రవీందర్ పాల్గొని తల్లి దండ్రులు ఆలోచింప జేసేటట్లు ప్రసంగించారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు కారకులవ్వలని ప్రభుత్వ బడుల్లోనే పిల్లల జీవితం ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో సి ఆర్ పి రమేష్ ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూ భారతి దరఖాస్తులను పరిష్కరించాలి

● భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల పై అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డితో కలిసి ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం



**హనుమకొండ జులై 24(పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో భూ భారతి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తో కలిసి హనుమకొండ, పరకాల ఆర్డీవోలు, తహసీల్దార్ల తో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండలాలకు సంబంధించి భూ భారతి దరఖాస్తుల డేటా ఎంట్రీ, నోటీసుల తయారీ, జారీ సంబంధించిన వివరాలను తహసీల్దార్లు కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ భూ భారతి దరఖాస్తులకు ఆన్లైన్ లో నోటీసులు తయారు చేసి అందించాలన్నారు. భూ భారతి దరఖాస్తులు వంద శాతం డేటా ఎంట్రీ పూర్తి కావాలన్నారు. గ్రామాల వారిగా వచ్చిన దరఖాస్తులకు సంబంధించి నోటీసులు జారీ చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. డేటా ఎంట్రీ కి తగిన సిబ్బందిని కేటాయించాలని తహసీల్దార్లకు సూచించారు రెవెన్యూ గ్రామాల వారిగా డేటా ఎంట్రీ చేయాలన్నారు. భూ భారతి దరఖాస్తుల డేటా ఎంట్రీ, నోటీసుల తయారీ, నోటీసుల జారీ, తదితర అంశాలపై ఆర్డీవోలు, తహసీల్దార్లకు కలెక్టర్, అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుక నిర్వహించిన బిఆర్ఎస్ కార్యకర్తలు



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి జులై 24 (పిసిడబ్ల్యు న్యూస్):** తిమ్మాపూర్ ఈరోజు మహాత్మనగర్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శ్రీ కల్వకుంట్ల తారక రామారావు గారి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీ కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి గారు, గ్రామశాఖ అధ్యక్షులు అదిశేర్ల సత్యం, ఎద్ల అంజిరెడ్డి, మాశెట్టి శివకృష్ణ, కేతిరెడ్డి అరవింద్ రెడ్డి, అసంపల్లి అశోక్,ఉల్లెంగుల నవీన్,జక్కని రవీందర్,నేదునూరి గంగరాజం,సానాగొండ అజయ్,మడుపు శ్రీనివాస్ రెడ్డి, గూడ కృష్ణ, వీరేశం,కీసర అరవింద్, కన్నం నర్సయ్య,నాయిని రమేష్,యమా తిరుపతి పాల్గొన్నారు

# ఘనంగా బిఆర్ఎస్ యువనాయకులు కాట సుధీర్, చంద్రకాంత్ పుట్టినరోజు వేడుకలు

● శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, కడెం పల్లి శ్రీనివాస్ గౌడ్,ఎమ్మె సత్యనారాయణ





**షాద్ నగర్, జులై 24 (పిసిడబ్ల్యు న్యూస్):**రంగారెడ్డి జిల్లా కొత్తూరు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ నివాసంలో బిఆర్ఎస్ యువనాయకులు కాట సుధీర్, చంద్రకాంత్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, కడంపల్లి శ్రీనివాస్ గౌడ్,ఎమ్మె సత్యనారాయణ హాజరై పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నరసింహ గౌడ్,మాజీ కౌన్సిలర్ బి ఎస్ సుధీర్, జెడ్పీటీసీ తనయుడు రామకృష్ణ, మాజీ సర్పంచ్ అజయ్ నాయక్,మొగ్ర జనార్ధన్ రెడ్డి,యువ నాయకుడు శివచారి,దినేష్ సాగర్,సాగర్, గుట్ట రాజు, మల్లేష్, నడి కూడా సంతోష్, రాఘవేందర్, ఉమా మహేష్,గోపాల్ గౌడ్,మధు, చంద్రకాంత్ మరియు బిఆర్ఎస్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అభినందన పూర్వక ధూప దీప నివేదన అర్చక సమ్మేళనం

● ప్రతి ధూప దీప నైవేద్య అర్చకునికి దేవాదాయ శాఖ ద్వారా అందించే పథకాలను సద్వినియోగపరిచే విధంగా ఒక కార్యాచరణను రూపొందించుచున్నాము ● తిరునగరి వెంకటాద్రి స్వామి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి






**కరీంనగర్ జిల్లా ప్రతినిధి 24 జూలై (పిసిడబ్ల్యు న్యూస్):** హైదరాబాద్ ధూప దీప నైవేద్య అర్చకుల అభినందన పూర్వక ఆత్మీయ సమ్మేళనం తెలంగాణ సారస్వత పరిషత్ భవనంలో అత్యంత కోలాహలం గా జరిగినది. ఈ కార్యక్రమానికి వివిధ జిల్లాల అధ్యక్ష కార్యవర్గ సబ్యులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హాజరు అయినారు . మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం అయిన ఈ అర్చక సమ్మేళనం ఆద్యంతం ఉత్సాహం గా సాగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సంఘం అభ్యర్థనను మన్నించి గౌరవ దేవాదాయ శాఖ కమిషనర్ గారు వెంకట రావు గారు హాజరు అయి దూప దీప నైవేద్య అర్చకులకు ప్రభుత్వం ద్వారా అందే పథకాల గురించి వివరిస్తూ ప్రతి అర్చకునకు పథకాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా సంఘాలు మారుమూల అర్చకులకు కూడా ఈ పథకాల గురించి వివరించాలని తెలియ జేశారు తెలంగాణ ప్రభుత్వం దేవాదాయ శాఖ మంత్రి గారు కొండా సురేఖ గారు ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ ప్రత్యేక దృష్టి సారించారని అర్చక ఉద్యోగులతో పాటు డి డి యన్ అర్చకులకు మేలు జరిగేలా నావంతు కృషి చేస్తానని తెలియ జేశారు దేవాలయాలలో వివాదాలకు తావులేకుండా అర్చకులు తమ విధులు నిర్వహించుకోవాలని సూచన చేశారు అనంతరం జరిగిన కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ గారు వివిధ జిల్లాల అధ్యక్షుల ను ఉద్దేశించి మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన చండీ కుబేర పాశుపత యాగం విజయ వంతం అయినదని ప్రకటించారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవజ్జుల ప్రసాద్ శర్మ మాట్లాడుతూ జిల్లా సంఘాల అధ్యక్ష కార్యదర్శి లు నిరంతరం అర్చకుల తో సత్సంబంధాలు సత్సంబంధాలు కలిగి ఉండాలని అర్చకులకు ఎటువంటి ఇబ్బంది కలిగినా మేము ఉన్నామనే ధైర్యాన్ని కలిగించాలని కోరారు సంవత్సరం లో ఒక్క సారైనా జిల్లా కేంద్రాలలో డి డి యన్ అర్చక సంఘం ద్వారా స్థానిక ప్రజల అభీష్టానికి అనుగుణంగా యజ్ఞయాగాది క్రతువులు నిర్వహించి దూప దీప నైవేద్య అర్చక ఖ్యాతిని పెంపొందించి ప్రజల మనస్సుల ను చూరగొనలని సూచన చేశారు. మరొక ప్రధాన కార్యదర్శి తిరునగరి వెంకటాద్రి స్వామి మాట్లాడుతూ డి డి యన్,అర్చకుల సమస్యలు బాధలు డి డి యన్ అర్చక వృత్తి నిర్వహించే వారికే తెలుస్తాయని నెలనెల వేల రూపాయల జీతం తో కుటుంబ జీవనం సాగించే వారికి అర్థం కాదని డి డి యన్ అర్చక సమస్యల పై పూర్తి అవగాహన లేకుండా సామాన్య అర్చకులకు ఏదో మేలు చేస్తున్నట్లుగా నటిస్తూ కొంతమంది అర్చక సమాఖ్య పెద్దలు వ్యవహరిస్తున్నారని ధైర్యం ఉంటే వారి ఉద్యోగానికి రాజీనామా చేసి దూప దీప నైవేద్య అర్చకునిగా జీవనం సాగించాలని హితవు పలికారు .అనంతరం చండీ కుబేర పాశుపత యాగం విజయ వంతం కొరకు కృషి చేసిన వివిధ జిల్లాల కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలుపుతూ రాష్ట్ర సంఘం తరుపున ప్రశంస పత్రాలు అందించారు రాష్ట్ర సంఘం పెద్దలుగా కోశాధికారి నందనం హరికిషన్ ,గౌరవ సలహా దారులు డాక్టర్ రామలింగేశ్వర శర్మ ,లక్ష్మీ నరసయ్య శర్మ రాష్ట్ర అధికార ప్రతి నిధులు తిరుక్కోవల్లూర్ శ్రీనివాసమూర్తి, మరింగంటీ భార్గవ చార్యులు క్రమశిక్షణ సంఘం సబ్యులు ఓరుగంటి మాధవ రావు కర్నె సాంబయ్య ,సరస్వతి భట్ల శ్రీధర్ శర్మ , రాష్ట్ర ఉపాధ్యక్షులు ,సహాయ కార్య దర్శి లు ప్రచార కార్యదర్శి లు వివిధ జిల్లాల అధ్యక్షులు చలివేదుల రాజేశ్వర శర్మ , వఝల శిరీష్ శర్మ , కృష్ణ మాచర్యులు , పగుడిమర్రి ప్రసాద్ శర్మ, బస్మంగి శంకరయ్య, అడవయ్య స్వామి, చంద్ర శేఖర్ స్వామి , వెంకట రమణా చర్యులు గణేష్ సిద్ధాంతి , జ్ఞానేశ్వర్ ,మహేష్ ,సుబ్రమణ్య శర్మ ,లక్ష్మి కాంతా చార్యులు, పాటి మెట్ల శివ ప్రసాద్ మరియు ఇతర జిల్లాల అధ్యక్ష కార్యదర్శి కార్యవర్గ అర్చక మిత్రులు పాల్గొన్నారు

# పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి అక్రమ అరెస్టుపై శ్రీకాళహస్తిలో నిరసన




**శ్రీకాళహస్తి జులై 24 (పిసిడబ్ల్యు న్యూస్):** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి అక్రమ అరెస్టు నిరసిస్తూ శ్రీకాళహస్తి పట్టణం, గాలిగోపురం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నల్ల జెండాలతో నిరసన తెలియజేశారు మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి అక్రమ అరెస్టు ని తీవ్రంగా ఖండిస్తున్నాను. మంచి మనిషి రాష్ట్ర అభివృద్ధి కొరకు ఢిల్లీలో చక్రం తిప్పుతూ జగనన్న తమ్ముడిగా రాష్ట్ర అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న మనిషిని తమ రాజకీయ లబ్ధి కోసం అరెస్టు చేయడం దారుణం. కూటమి కక్ష పూర్విత రాజకీయాలు ఎల్లకాలం సాగవు. కూటమి అరాచకాలపై ప్రజలు తిరగబడే కాలం దగ్గర్లో ఉంది. మిధున్ రెడ్డి అక్రమ అరెస్టులను నిరసిస్తూ రాష్ట్రం మొత్తం తోడుగా ఉందని అన్నారు. ఉండవల్లి అరుణ్ కుమార్ మాటలను చంద్రబాబు నాయుడు గుర్తు చేసుకోవాలని రానున్న రోజులలో కూటమికి డిపాజిట్లు కూడా రావని తెలిపారు. అలాగే ప్రశ్నిస్తానని వచ్చిన పవన్ కళ్యాణ్ ప్రజలను గాలికి వదిలేసి తన సినిమా రేట్లు దారుణంగా పెంచుకొని దీని కోసమే రాజకీయాలకు వచ్చానని చెప్పడం చూస్తుంటే చాలా బాధేస్తుందన్నారు. సీఎం చంద్రబాబు కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారు. లిక్కర్ స్కామ్ అనేది వట్టి అభూతకల్పన. వైయస్ఆర్ సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి వస్తున్న జనాధలను చూసి ఓర్వలేక అలాగే ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రజలను డైవర్ట్ చేయడానికి కుట్రపన్నుతున్నారు. ఇప్పటివరకు మద్యం అక్రమ కేసులు అరెస్ట్ చేసిన మా పార్టీ నేతలకు ఎలాంటి ఆధారాలు చూపలేదు. మీరు పెట్టే అక్రమ కేసులకు పార్టీ నేతలు ఎవరు భయపడరు అన్నారు. మీరు ఈరోజు చేస్తున్న ప్రతి దానికి భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకుంటారని అన్నారుదేవస్థానం మాజీ చైర్మన్ అంజూరూ తారక శ్రీనివాసులు,ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నాం వాసుదేవ నాయుడు, ఏర్పేడు మండల ఇంచార్జ్ గున్నేరీ కిషోర్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష,ఏర్పేడు మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, తొట్టంబేడు మండల అధ్యక్షుడు కోగిల సుబ్రహ్మణ్యం, శ్రీకాళహస్తి నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫరీద్,మున్నా రాయల్,జయ శ్యామ్ రాయల్, కంఠ ఉదయ్ కుమార్,మస్తాన్,యువజన విభాగం అధ్యక్షులు శ్రీవారి సురేష్,కోలూరు హరినాయుడు, ఆశ కిరణ్,పులి రామచంద్ర,ఫజల్,అస్లాం,వయ్యాల మనోహర్ రెడ్డి,భాస్కర్ ముదిరాజ్, రామచంద్రారెడ్డి, గంగాధరం,కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డి,మస్తాన్,శివ కుమార్ యాదవ్,బాలిశెట్టి శేఖర్,పసల కృష్ణయ్య,మొద్దుమూడి రవి, ఇలగనూరు నాగరాజ్, చెంచయ్య నాయుడు, అంకయ్య,గిరిధర్ రెడ్డి,శ్రీరాముల రెడ్డి,కాణిపాకం సురేష్,గఫూర్ భాష, షర్మిల ఠాగూర్,జూమ్లేష, డాక్టర్ శంకర్, నారాయణ, ఆరిఫ్, మా బాషా, యుగంధర్ రెడ్డి,పెరుమాల చౌదరి, జీవీకే రెడ్డి,అప్పిని సుధాకర్,బాబు, సుబ్రహ్మణ్యం,ముని కుమార్,గౌస్ బాషా, ప్రసాద్,ప్రసాద్ నాయుడు, కామి వెంకటేశ్వర్లు,మంచు సురేఖ,జై కృష్ణారెడ్డి,సుధాకర్ రెడ్డి, నరేంద్ర, మోహన్ రెడ్డి, రాజా, లోకనాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, పుల్లయ్య,చంగల్రాయలు , ప్రభు,చిన్న,మని రాజు,ఆర్ట్ మణి,కలివేలయ్య, కృష్ణారెడ్డి, రామ్మూర్తి, అట్ల రమేష్,ఇలియాజ్, నాగార్జున రెడ్డి,మునరత్నం రెడ్డి, కరిముల్లా, ముని కృష్ణారెడ్డి, రాజేంద్ర,చెంచయ్య నాయుడు, ఊరందూరు రంగయ్య,సాయి, యాకోబ్,సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

● బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గుదే మధుసూదన్ యాదవ్



**యాదాద్రి,జులై 24 (పిసిడబ్ల్యు న్యూస్):**యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం గురువారం రోజున బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో గూదే మధుసూదన్ అధ్యక్షతన రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మోత్కూర్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్క్ షాప్ లో పాల్గొనడం జరిగింది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీ చేసేందుకు బిజెపి సిద్ధంగా ఉంది. ప్రతి ఒక్కరూ గ్రామాల్లో అభివృద్ధి పనులకే కాదు, గ్రామీణ ప్రాంత ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమే ఇస్తున్నదని నిధులు వివరించాలి,గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయాలి అలాగే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అవినీతిని కూడా ప్రజలకు అర్థమయ్యేలా తెలియజేయాలి అప్పు డే ప్రజలు బిజెపి వైపు నిలు స్తారని అన్నారు. ఈ కార్య క్రమంలో జడ్పి టిసి ప్రబారి పోచం సోమయ్య, ఎంపీటీసీ ప్రబారి షేక్ సయ్యద్, జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, భీమిడి తిరుమల్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి వేముల దశరథ, ఉపాధ్యక్షులు బాల నరసయ్య, గుంటి సతీష్,మండలకార్యదర్శి బండ నరసింహ, కోషధికారి కడమంచి సైదులు, నాయన ఉపేందర్, నల్లపోగుల వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.